Follow: @ANNTELUGU
ANN తెలుగు
20-06-2025
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్   సంపుటి- 22   సంచిక- 197   పేజీలు-08   వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI   REGISTERED NUMBER: APTEL/2003/09316   WWW.EPAPER.MAHAADAILY.COM



## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ భేష్

సీఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు

లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న తెలంగాణ, టీబీఐజీసీ ప్రతినిధులు

వివరాలు 3లో

టాప్ న్యూస్

### అదంతా తప్పుడు ప్రచారం



- జూబ్లీహిల్స్ బరిలో నేనే ఉన్నా
- మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్
- ఏడాదిన్నర కాలంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నా

03


### నిరూపిస్తే రాజీనామా చేస్తా



- కేబినెట్ ఆమోదం లేకుండా కట్టారన్నది నిజం కాదు
- గత మంత్రివర్గంలోని ముగ్గురు మంత్రులు ప్రస్తుతం సీఎం రేవంత్ పక్కనే ఉన్నారు
- వారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయని ఎంపీ ఈటల రాజేందర్ చురక

02

### ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధంలో జోక్యం వద్దు



- అమెరికాకు రష్యా స్ట్రాంగ్ వార్నింగ్
- వారం రోజులుగా ఇరాన్, ఇజ్రాయిల్ పరస్పర దాడులు
- ఎలాంటి సైనిక సహాయం అందించవద్దని అల్టిమేటం


03



## నేటి నుంచే టెస్ట్ సమరం!

- ఇంగ్లాండ్‌తో టీమిండియా ఢీ
- లీడ్స్ లోని హెడింగ్లీలో తొలి టెస్టు మ్యాచ్
- శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి యువ భారత్
- అనుభవం లేని బ్యాటింగ్‌కు ఇంగ్లండ్‌లో అగ్ని పరీక్ష

వివరాలు 3లో




## మెఘాకు కేంద్రం షాక్

- టెండర్ల లో పాల్గొనకుండా ఏడాది నిషేధం
- నాసిరకం పనులపై నేషనల్ హైవే అథారిటీ ఆగ్రహం
- పనులు జరుగుతుండగానే కూలిన వంతెనలు

వివరాలు 3లో

## ఈ దేశంలో ఇంగ్లీష్‌లో మాట్లాడే వాళ్లు సిగ్గుపడే రోజులొస్తాయ్

మాజీ ఐఏఎస్ రచించిన పుస్తకావిష్కరణ సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

వివరాలు 2లో



# బనకచర్లను అడ్డుకోండి

## తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన

జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఏపీ

గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి

మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి.. ఇచ్చంపల్లి నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం

జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ వినతి

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టీకరణ

**ఢిల్లీ, మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరిబనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ 1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు.

మిగతా 2లో

### గొడవలొద్దు..

#### తెలంగాణపై ఎప్పుడైనా కొట్లాడానా?

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం
- సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- తెలంగాణ బీజేపీ నాయకులు బనకచర్లను వ్యతిరేకించలేదు
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు

02

## రైతు భరోసాకు ఇంటింటా జేజేలు!

### 5 ఎకరాల వరకు నిధుల జమ

రూ.1189 కోట్లు జమ చేసిన ప్రభుత్వం

సాగు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా

: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**హైదరాబాద్, మహా:** అన్నదాతల ఖాతాల్లో రైతుభరోసా నిధుల జమ కొనసాగుతోంది. గురువారం ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతు భరోసా నిధులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. తొమ్మిది రోజుల్లో అర్హులైన రైతులందరికీ రైతు భరోసా వేసే లక్ష్యంతో నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

మిగతా 2లో

## కేసీఆర్ ఏ గ్రామంలోనూ ఇళ్లు కట్టలే

### దత్తత గ్రామం వాసాలమర్రిని ఆగం చేశారు

- పదేండ్లు బొమ్మ ఇండ్లు చూపించి ఓట్లు వేయించుకుండు
- కేసీఆర్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్
- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత




**యాదాద్రి జిల్లా, మహా:** ఆగం చేసిన వాసాలమర్రిని అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కేసీఆర్ వాసాలమర్రి ప్రజలను మోసం చేశారని ఫైర్ అయ్యారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మ ఇండ్లు చూపించుకుని ఓట్లు వేయించుకున్నారని మండిపడ్డారు. గురువారం యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో 205 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఒక్క వారంలోనే వాసాలమర్రిని బాగు చేస్తున్నామని చెప్పారు. పేదోడి సొంతింటి కల సాకారం చేస్తున్నం.

మిగతా 2లో



## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవం

వివరాలు 5లో

## ఆసుపత్రి నుంచి సోనియా డిశ్చార్జి

ఉదర సంబంధిత సమస్యతో 15న ఆసుపత్రిలో చేరిక

ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుల వెల్లడి

03

### వరంగల్ కాంగ్రెస్‌లో వార్!

- కొండా మురళి సంచలన వ్యాఖ్యలు
- పరకాలలో 75 ఏళ్ల దరిద్రమైన ముసలోడు ఎమ్మెల్యేగా గెలిచాడు
- బయట పార్టీల నుంచి వచ్చినోళ్లకు ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలి
- కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డిపై పరోక్షంగా మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు

వివరాలు 3లో

సోషల్‌మీడియాపై

### సైబర్ నిఘా

- చైల్డ్ పోర్న్ వీడియోలు షేర్ చేస్తోన్న నిందితుల అరెస్టు
- ఐపీ అడ్రస్‌ల ఆధారంగా వారిని అదుపులోకి
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ వెల్లడి

03

### బేసిక్స్ తెల్వదు.. బేసిన్లు తెల్వదు

- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్
- చంద్రబాబును అడుక్కునే బుద్ధి పోలేదెందుకు?
- మీటింగ్ దేనికి.. ప్రాజెక్టు ఆపడానికా? కట్టుకోమనడానికా?
- సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కు ప్రాజెక్టులపై అవగాహన లేదు

02

# బనకచర్లను అడ్డుకోండి

(మొదటిపేజీ తరువాయి)



ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు.

గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ 1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరంబనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లినాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ 2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....**

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరురంగారెడ్డి, సమ్మక్కసారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

**ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం నిర్వహిస్తామన్నారు : మంత్రి ఉత్తమ్**

గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# బేసిక్స్ తెల్వదు.. బేసిన్లు తెల్వదు

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

### చంద్రబాబును అడుక్కునే బుద్ధి పోలేదెందుకు?
### మీటింగ్ దేనికి.. ప్రాజెక్టు ఆపడానికా? కట్టుకోమనడానికా?
### సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కు ప్రాజెక్టులపై అవగాహన లేదు



**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడకుండా రాజకీయ వేదికగా మార్చిండు. బనకచర్లను ఆపడానికి ప్రయత్నం చేయకుండా.. బనకచర్లను గ్రీన్ సిగ్నల్ ఇచ్చావు. గోదావరిలో 1000, కృష్ణాలో 500 టిఎంసీలు ఇచ్చి ఎంతైనా తీసుకుపో అంటాడు. మీ అయ్యా జాగిరా..? నువ్వేమైనా రాజువా..? నువ్వు ఎలా చెబుతావు..? ఇది డెమొక్రటిక్ ప్రభుత్వం. స్టేట్ ఆఫ్ తెలంగాణ. హూ ఆర్ యు టెల్ లైక్ దట్. మీ మూర్ఖత్వం వల్ల రాష్ట్రం నష్టపోయే ప్రమాదం ముందు రేవంత్ రెడ్డి తెలియకపోతే తెలుసుకొని మాట్లాడు. నిన్నటి ప్రెజెంటేషన్‌లోనే సుబ్రమణ్య ప్రసాద్ స్పష్టంగా చెప్పాడు. 968 టీఎంసీలకు తెలంగాణలో ప్రాజెక్టుగా రూపకల్పన జరిగింది, అందులో 946 టీఎంసీ సీడబ్ల్యూసీ హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చింది అని చెప్పిండు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**పులిబిడ్డ కాదు.. ఎకిలి మాటల బిడ్డ..**

ఏ ప్రాజెక్టు ఏ బేసిన్ మీద ఉందనే పరిజ్ఞానం లేని అజ్ఞానీ రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి నల్లమల్ల పులిబిడ్డ కాదు, ఎకిలి మాటల ముద్దుబిడ్డగా అభివర్ణించారు. రేవంత్ రెడ్డికి బూతుల గురించి తెలిసినంతగా బేసిన్‌లా గురించి తెలియదని చెప్పారు. నీటి ప్రాజెక్టులపై అవగాహన లేని అజ్ఞాని రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదుల, బనకచర్ల ప్రాజెక్ట్ ఏ బేసిన్‌లో ఉందో తెలియని అజ్ఞాని రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. అఖిలపక్ష ఎంపీల సమావేశంలో బుధవారం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందించారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్ లో హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'బేసిన్‌లా గురించి బేసిక్ నాలెడ్జ్ లేని వ్యక్తి రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డికి బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిక్ నాలెడ్జ్ మీద లేదు. ఇష్టం వచ్చినట్లు సొల్లు వాగుడు తప్పా.. సంస్కారం గురించి రేవంత్ రెడ్డికి తెలియదు' అని మాజీ మంత్రి హరీశ్ రావు దుయ్యబట్టారు. జగన్‌తో ఏమి మాట్లాడామో ఎజెండా ఉంటే బయట పెట్టు. రెండు రాష్ట్రాలకు నదీజలాల గురించి కేసీఆర్ మాట్లాడారు. వాస్తవానికి ఆ ప్రస్తావన ముందుకు పోలేదు. జగన్ అంగీకరించలేదు. నది మార్గంగా నీళ్లు తేవాలని అప్పుడు అనుకున్నారు. దానివల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం పరిధిలో నీళ్లు వస్తాయి అని. కానీ ఈరోజు వీళ్లు చేస్తున్నది నది మార్గంగా కాకుండా, తెలంగాణ టచ్ కాకుండా 200 టీఎంసీలు తన్నుకుపోతున్నారు. దీని ఆపాల్సిన బాధ్యత మన మీద లేదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

**ద్రోహానికి ఉరి తీసినా తప్పులేదు..**

'భగవంతుడికి భక్తుడికి అనుసంధానం అంబికా దర్బార్ భక్తిలా చంద్రబాబు నాయుడుకు రేవంత్ రెడ్డికి ఆదిత్యా నాథ్ దాస్ అనుసంధానంగా ఉన్నాడు. తెలంగాణకు గోదావరి నది నుంచి 1000 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 500 టీఎంసీ సరిపోతాయని ఎలా అంటాడు' అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణకు గోదావరి జలాలు వెయ్యి టీఎంసీలు సరిపోతాయని బనకచర్ల ప్రాజెక్ట్ కట్టుకోండి అని రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడని ఆరోపించారు. 'తెలంగాణకు గోదావరి జలాలు 960 టీఎంసీలతో పాటుగా 1950 టీఎంసీలు కావాలని ఆనాడే కేంద్ర జలవనరుల మంత్రికి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ లేఖ రాశారు. నీటి జలాలపై కేసీఆర్‌కు ఉన్న శ్రద్ధ రేవంత్ రెడ్డికి లేదు' అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రాష్ట్ర హక్కులు చంద్రబాబుకు రాసి ఇస్తానంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు రేవంత్ రెడ్డి ఖబడ్దార్ అని హెచ్చరించారు. 'చంద్రబాబు అడుగులకు రేవంత్ రెడ్డి మడుగులు ఒత్తుతున్నారు. బానిస బతుకులకు రేవంత్ రెడ్డి దాసోహం అవుతున్నాడు. రేవంత్ రెడ్డి తప్పులు కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి గొంతు చించుకుంటాడు' అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హరీశ్ రావు మండిపడ్డారు. గోదావరి, కృష్ణా విషయంలో రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి ఉరి తీసినా తప్పులేదు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### రైతు భరోసాకు
# ఇంటింటా జేజేలు!



(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటి వరకు 62 లక్షల 47వేల మంది రైతులకు ఒక కోటి 6 లక్షల ఎకరాలకు రూ.6,404 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..**

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో లభిస్తున్న ఈ ఆర్థిక చేయూత, వారిని అప్పుల ఊబి నుంచి బయటపడటంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలలో' రైతు భరోసా కూడా ఒకటి. ఈ గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం అమలు, తక్షణ నిధుల విడుదల ద్వారా వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని, రైతుల ఆర్థిక సాధికారతను సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అంచనా.

### కేసీఆర్ ఏ గ్రామంలోనూ
# ఇల్లు కట్టలే



(మొదటిపేజీ తరువాయి)

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మలు చూపించుకుని ఓట్లు వేయించుకున్నాడు తప్ప ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. మేం మాత్రం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నాం.

**20 లక్షల ఇండ్లు కట్టిస్తాం..**

ఇందిరమ్మ ప్రభుత్వమంటేనే పేదోడి ప్రభుత్వం. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. భూభారతి చట్టంతో భూములను కాపాడుతాం. ఆగస్టు లోపు భూసమస్యలు మొత్తం పరిష్కరిస్తాం. తప్పును ఒప్పుగా.. ఒప్పును తప్పుగా చేసి పదేండ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన కేసీఆర్.. మళ్లీ ప్రజలకు నమ్మించి మోసం చేయడానికి కుట్ర చేస్తుండని పొంగులేటి అన్నారు. కేసీఆర్ వాసాలమర్రిలో ఇక్కడి అవ్వతో అన్నం తిని దేశానికి రోల్ మోడల్ చేస్తామని మాట ఇచ్చి.. మిమ్మల్ని ఆగం చేసిండు. వాళ్లు ఆగం చేసి పోతే... మేం ఇందిరమ్మ ఇండ్ల మొదటి ప్రొసిడింగ్ ను అప్పట్లో కేసీఆర్ తో భోజనం చేసి హాస్పి టల్ పాలైన ఆగవ్వకు ఇస్తున్నం. కేసీఆర్ దత్తత తీసుకుంటే.. జీవితాలు మారుతాయని అనుకుంద్రు... మాయమాటలు చెప్పి నట్టేట ముంచిండు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

**కేసీఆర్ వల్లకాడు చేసిండు..**

కేసీఆర్ దత్తత గ్రామమైన వాసాలమర్రిని ఆయన వల్లకాడు చేశాడని, ఆ గ్రామాన్ని బాగు చేస్తామని బీర్ల అయిలయ్య అన్నారు. వాసాలమర్రి ప్రజలకు కేసీఆర్ చేసిన గాయాలకు సీఎం రేవంత్ రెడ్డి అయింట్‌మెంట్ పెడుతున్నారని, ఫాం హౌస్ కు రోడ్డు కోసం వాసాలమర్రిని కేసీఆర్ వల్లకాడు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.వాసాలమర్రి మాదిరిగానే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేశాడని, వాసాలమర్రిని ఆదుకుంటానని తిర్మలాపూర్ కు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇవాళ నిజం చేశాడని చెప్పారు.కేసీఆర్ తెచ్చిన ధరణితో రైతులు ఆగమయ్యారని, అందుకే భూభారతి చట్టాన్ని తెచ్చి రైతులకు చుట్టంగా మార్చిన ఘనుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.



### ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధంలో
# జోక్యం వద్దు

- అమెరికాకు రష్యా స్ట్రాంగ్ వార్నింగ్
- వారం రోజులుగా ఇరాన్, ఇజ్రాయిల్ పరస్పర దాడులు
- ఎలాంటి సైనిక సహాయం అందించవద్దని అల్టిమేటం

**ఇంటర్నెట్ డెస్క్, మహా:** ఇరాన్ఇజ్రాయెల్ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని, అలా అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అమెరికాను రష్యా హెచ్చరించింది, ఇజ్రాయేల్‌కు మద్దతుగా అమెరికా సైన్యం రంగంలోకి దిగనుందనే వార్తలు వస్తోన్న వేళ రష్యా స్పందించింది. రష్యా డిప్యూటీ విదేశాంగ మంత్రి సెర్గీ రయబ్కోవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇజ్రాయేల్‌కు నేరుగా సైనిక సహాయం అందించవద్దని అమెరికాను హెచ్చరించారు. 'అలాంటి ఊహాలు, సైద్ధాంతిక అవకాశాలపైనా వాషింగ్టన్ జాగ్రత్తగా ఉండాలని మేము హెచ్చరిస్తున్నాం. ఇది మొత్తం పరిస్థితిని తీవ్ర అస్థిరతకు గురిచేసే చర్య అవుతుంది' అని ఆయన స్పష్టం చేశారు.


**పరస్పర దాడులు..**

మరోవైపు ఇరాన్, ఇజ్రాయిల్ పరస్పరం ఒకరిపై ఒకరు మిస్సైళ్లు, డ్రోన్లు ప్రయోగించుకుంటున్నాయి. తమ దాడులకు ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను ఆపేందుకేనంటూ ఇజ్రాయిల్ చెబుతోంది. ఇరాన్ యురేనియం శుద్ధి కేంద్రాలను ధ్వంసం చేసింది. టెహ్రాన్ అణు బాంబులు తయారు చేయకుండా అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) హెచ్చరించింది. ఆ వెంటనే ఇజ్రాయిల్ దాడులు చేసింది.

# గొడవలొద్దు..

### తెలంగాణపై ఎప్పుడైనా కొట్లాడనా?

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం
- సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- తెలంగాణ బీజేపీ నాయకులు బనకచర్లను వ్యతిరేకించలేదు
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, మహా:** ఏపీ ప్రభుత్వం నిర్మించాలని భావిస్తున్న బనకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. తాజాగా ఈ విషయంలో చంద్రబాబుతో పోరాటనికి అయినా సై అంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో విపక్షాలు చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారంటూ చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో రేవంత్ వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.

సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నీటి ప్రాజెక్టులపై మాట్లాడారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? అని అడిగారు. కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదని, కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలని తెలిపారు.

**ఎప్పుడూ అభ్యంతరం చెప్పలే..**

గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, గోదావరి నీళ్లను రెండు రాష్ట్రాలు ఉపయోగించుకుంటున్నాయని, నీళ్లు ఉన్నాయి కాబట్టి వాళ్లు తీసుకోవచ్చు, మేము తీసుకోవచ్చనని అన్నారు. కృష్ణా నదిలో మాత్రమే నీళ్లు తక్కువ ఉన్నాయని, కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందామని తెలిపారు. దేవాదుల, కల్వకుర్తి తాను ప్రారంభించిన ప్రాజెక్టేలేనని, కాళేశ్వరం ప్రాజెక్టును తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ప్రారంభించిన ప్రాజెక్టులన్నీ నిర్మించుకోమ్మని చెప్తున్నానని, వాళ్లు ప్రాజెక్టులు నిర్మించుకుంటే నేనేమీ అడ్డుచెప్పనని స్పష్టం చేశారు.

**ఎవరికీ నష్టం ఉండదు..**

గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, ఏపీ, తెలంగాణ రెండూ వాడుకోవచ్చని, కృష్ణా నదిలో మాత్రమే నీళ్లు తక్కువ ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. గోదావరిలో ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు నిర్మించుకుందామని వెల్లడించారు. రెండు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉందామని అన్నారు. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని, కేటాయింపుల చట్టబద్ధత కోసం కేంద్రం వద్ద కూర్చుని మాట్లాడుకుందామని కోరారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని, తెలంగాణ కూడా ప్రాజెక్టులు కట్టుకుని బాగుపడాలని కోరుకుంటానని తెలిపారు. గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని కోరారు. ఏపీ, తెలంగాణ.. రెండు రాష్ట్రాలు అభివృద్ధి కావాలని అన్నారు.

# నిరూపిస్తే రాజీనామా చేస్తా

### కేబినెట్ ఆమోదం లేకుండా కట్టారన్నది నిజం కాదు

గత మంత్రివర్గంలోని ముగ్గురు మంత్రులు ప్రస్తుతం సీఎం రేవంత్ పక్కనే ఉన్నారు
వారిని అడిగితే వాస్తవాలు తెలుస్తాయని ఎంపీ ఈటల రాజేందర్ చురక



**హైదరాబాద్, మహా :** కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్‌లో ఆమోదం పొందలేదన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం కట్టారని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాను అని సవాల్ విసిరారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు కట్టిన సంఘటన దేశంలో ఎక్కడైనా ఉందా ? అని ప్రశ్నించారు. ఇలాంటి కీలక అంశాలపై కేబినెట్ ఆమోదం లేకుండా కేసీఆర్ ఎప్పుడూ నిర్ణయాలు తీసుకోలేదని తెలిపారు. ఆనాడు కేసీఆర్ కేబినెట్ లో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పుడు మీ పక్కనే ఉన్నారు వారిని అడగండి స్పష్టంగా చెప్తారు అని చురకలు అంటించారు. కేబినెట్ ఆమోదానికి సంబంధించిన ఆధారాలు అన్నీ ఇస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి బట్టకాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ప్రతీ కేబినెట్ సమావేశంలో.. మంత్రులు తీసుకున్న నిర్ణయాలపై చర్చ చేసేవారని గుర్తుచేశారు. ఇది నిజం కాదని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. 'తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగింది. నేను జైళ్లకు పోయాను. నా రక్తం చిందించా. పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా?. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మించతలపెట్టారు. కానీ పూర్తి చేయలేదు' అని ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తిచేయాలి. అవినీతి నిగ్గు తేల్చాలి. లేకపోతే విచారణను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో వార్!

## కొండా మురళి సంచలన వ్యాఖ్యలు

పరకాలలో 75 ఏళ్ల దరిద్రమైన ముసలోడు ఎమ్మెల్యేగా గెలిచాడు

బయట పార్టీల నుంచి వచ్చినోళ్లకు ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలి

కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డిపై పరోక్షంగా మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు



**వరంగల్, మహా:** వరంగల్ కాంగ్రెస్‌లో గ్రూప్ వార్ ముదురుతోంది. సొంత పార్టీ ఎమ్మెల్యేలు రేవూరి, కడియంపై మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేసి, రాజకీయంగా దుమారం రేపారు. తన ఎస్కార్ట్ వ్యవహారంపై వరంగల్ పోలీస్ కమిషనర్‌పై కొండా మురళి మండిపడ్డారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గురువారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన మురళి.. సొంత పార్టీ నాయకులతో పాటు విపక్ష నాయకులపై విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మురళి వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఏ విధంగా స్పందిస్తుందోననే ఆసక్తికర చర్చ జోరుగా సాగుతున్నది. విపక్ష బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు దయాకర్ రావు తమ్ముడు బీజేపీ నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావులను మురళి విమర్శించారు. ప్రస్తుతం సొంత కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలపై తనదైన తీరులో విరుచుకుపడ్డారు. వారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

### ఇజ్జత్ ఉంటే మీరు..

టీడీపీలో ఉన్నంతకాలం ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ఆకాశానికెత్తి, ఆ తర్వాత ఆయన ఓటమికి కారణమైన ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి మంత్రయాడని విమర్శించారు. 'ఎర్రబెల్లి కుటుంబాన్ని కొడితే కుక్కను కొట్టినట్టే అని వదిలేస్తున్న. పెద్దోడు మాట్లాడిండని వాళ్ళ తమ్ముడు ప్రదీప్ రావు మాట్లాడుతాడు' అంటూ సెటైర్ వేశారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కనుబొమ్మలు లేని నాయకుడు, కనుబొమ్మలు గీసుకునే నాయకున్ని మీరు ఎప్పుడైనా చూసారా అంటూ.. అంటూ కడియం శ్రీహరిపై అభ్యంతరకర పదాలు వాడారు. ఆ రోజు చంద్రబాబు నాయుడుని, ఈ రోజు కేసీఆర్, కేటీఆర్‌లను వెన్నుపోటు పొడిచిండని ఆ ఎన్‌కౌంటర్ల స్పెషలిస్టేనని కడియంను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లినప్పుడు తాను, తన భార్య సురేఖ తమ పదవులకు రాజీనామాలు చేశామని మురళి చెప్పారు. బయటి పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినప్పుడు ఇజ్జత్ ఉంటే మీరు కూడా రాజీనామాలు చేయాలికదా? అని కడియంతోపాటు.. బస్వారాజు సారయ్యను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇక 'పరకాలలో 75 ఏళ్ల దరిద్రుడు ఎమ్మెల్యేగా గెలిచాడు. మొన్ననే నాదగ్గరకు వచ్చి నా కాళ్లు పట్టుకున్నాడు' అంటూ రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి నోరుపారేసుకున్నారు. రేవూరి శాసన సభ ఎన్నికలకు ముందు బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. తన సొంత నియోజకవర్గమైన నర్సంపేట నుంచి కాకుండా పరకాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. పరకాల నియోజకవర్గంలో రేవూరి, కొండా వర్గాల మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా పరకాల నియోజకవర్గంలో తన బిడ్డ కొండా సుస్మిత పటేల్ రంగ ప్రవేశం చేయనుందని మురళి ప్రకటించి, కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఇరకాటంలో పెట్టారు.

# మేఘాకు కేంద్రం షాక్

- టెండర్ల లో పాల్గొనకుండా ఏడాది నిషేధం
- నాసిరకం పనులపై నేషనల్ హైవే అథారిటీ ఆగ్రహం
- పనులు జరుగుతుండగానే కూలిన వంతెనలు




న్యూఢిల్లీ, మహా : మేఘా కు కేంద్రం షాక్ ఇచ్చింది. నాసిరకం పనులతో తరచూ వార్తల్లో నిలుస్తున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్ )కు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ఏఐ) గట్టి షాక్ ఇచ్చింది. ఏడాది పాటు టెండర్లలో పాల్గొనకుండా నిషేధం విధించింది. దీనికి కారణం నాసిరకం పనులు చేయడమే. కేరళలోని చెంగల - నీలేశ్వరం సెక్షన్‌లోని ఎన్ హెచ్ 66కు సంబంధించి 77 కిలోమీటర్ల పనులను మేఘా సంస్థ దక్కించుకుంది. పనులు చేసింది. కానీ అవి జాతీయ రహదారుల స్థాయి నాణ్యతగా లేవు. రోడ్డు ఓ వైపు వంగిపోయినట్లుగా ఉండటంతో పాటు సరైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించలేదు. ఈ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎన్ హెచ్ఏఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రూ. 9 కోట్ల వరకు జరిమానా విధించింది. రహదారి నిర్మాణ సమయంలోనే మేఘా నిర్వాకాలు బయటపడ్డాయి. కాసరగోడ్ జిల్లాలోని పనులు జరుగుతున్న సమయంలో వంతెనల నిర్మాణాలు కూలిపోయాయి. వాటిపై ఎన్ హెచ్ఏఐ ఇంజినీర్లు దర్యాప్తు జరిపి సరైన డిజైన్ లేకపోవడం, నాణ్యతగా పనులు చేయకపోవడాన్ని గుర్తించి రిపోర్టు తయారుచేశారు.

మేఘా సంస్థ ఈ కాంట్రాక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ప్రకారం పొందింది. రోడ్ నిర్మించడమే కాకుండా 15 సంవత్సరాలు నిర్వహించాల్సి ఉంది. ఇప్పుడు ఆ రోడ్ ను మళ్లీ ప్రమాణాల ప్రకారం నిర్మించాల్సి ఉంది. మేఘా ఇంజినీరింగ్ ఎక్కువగా ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల్ని చేస్తుంది. రోడ్ కాంట్రాక్ట్ వంటి పనులను ఇతర రాష్ట్రాల్లో పొందింది. తెలుగు రాష్ట్రాల్లోనూ మేఘా చేపట్టిన పలు ప్రాజెక్టులపై వివాదాలున్నాయి. కానీ బయటకు రావడం చర్చల్లో ఉండటం ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం దాదాపుగా ఉండదు.



# అదంతా తప్పుడు ప్రచారం

- జూబ్లీహిల్స్ బరిలో నేనే ఉన్నా
- మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్
- ఏడాదిన్నర కాలంగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నా


**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నుంచి ఎవరు పోటీ చేస్తారని అంశంపై పార్టీలో, నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో ఏ నలుగురిని కదిలించినా కూడా ఇదే అంశంపై మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు మహమ్మద్ అజారుద్దీన్ ఆయన నివాసం వద్ద విలేకరులతో మాట్లాడారు. తాను కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీలో ఉన్నట్లు స్పష్టం చేశారు. తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో టికెట్ ఇచ్చినప్పటికీ ఆఖరి వరకు పోరాడానని తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగిందని అన్నారు.

మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సగం సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల కంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చేలా తాను పని చేశానన్నారు. తమ పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని కొన్ని పత్రికల్లో, మీడియా మాధ్యమాల్లో, వెబ్ సైట్లలో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని, తనకు టికెట్ ఇవ్వడంలేదని ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని కూడా తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో నమ్మకంగా ఉన్న తనకు పార్టీ అధినేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ ఆశీస్సులు ఉన్నాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గడిచిన ఏడాదిన్నర కాలంగా పని చేస్తున్నామని, ఇప్పటికీ పలుమార్లు బూత్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో సమావేశాలు సైతం నిర్వహించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహకారంతో తాను జూబ్లీహిల్స్ నియోజకవర్గం టికెట్ తెచ్చుకొని, గెలిచి రాహుల్ గాంధీ కి బహుమతిగా అందిస్తానన్నారు.

# నేటి నుంచే టెస్ట్ సమరం!

## ఇంగ్లాండ్‌తో టీమిండియా ఢీ

- లీడ్స్ లోని హెడింగ్లీలో తొలి టెస్టు మ్యాచ్
- శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి యువ భారత్
- అనుభవం లేని బ్యాటింగ్‌కు ఇంగ్లండ్‌లో అగ్ని పరీక్ష




**మహా:** భారత్, ఇంగ్లాండ్ మధ్య నేటి నుంచి లీడ్స్‌లోని హెడింగ్లీలో తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్ వెళ్లిన టీమిండియా ఒక టఫ్ ఫైట్‌కు సిద్ధం కాబోతుంది. ఈ టెస్ట్‌తో శుబ్‌మన్ గిల్ తన టెస్ట్ కెప్టెన్సీని మొదలుపెట్టనున్నాడు. కెప్టెన్‌గా తొలి టెస్ట్ గెలవాలనే ఒత్తిడి అతనిపై ఉంది. సో.. ఇది గిల్‌కు ఒక అగ్నిపరీక్ష లాంటిదే. ఇక తొలి టెస్ట్ కోసం ఇంగ్లాండ్ ఇప్పటికే తమ ప్లేయింగ్ 11ని ప్రకటించింది. భారత వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ రెండ్రోజుల క్రితం శుబ్‌భ్‌మాన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని తెలిపాడు.


### కీలకమైన నెంబర్ 3లో..

విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఖాళీగా ఉన్న స్థానం ఇది. ఇక ఐదో స్థానంలో పంత్ బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. మరి ఎంతో కీలకమైన నంబర్ 3లో ఎవరు బ్యాటింగ్ చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. లీడ్స్ వాతావరణం వేడిగా ఉండటంతో స్పిన్‌కు కాస్త అనుకూలంగా ఉండే ఛాన్స్ ఉంది. దాంతో రవీంద్ర జడేజాతో పాటు కుల్దీప్ యాదవ్‌ను ప్లేయింగ్ 11లో ఉండే అవకాశం మెండుగా ఉంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ కు ముందు భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మొదటి మ్యాచ్ లో కచ్చితంగా ఆడతానని చెప్పాడు. బుమ్రాతో పాటు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ లేదా అర్ష్ దీప్ సింగ్ కూడా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటారు. మొత్తంగా ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్‌లో టీమిండియా ప్లేయింగ్ 11 ఇలా ఉండే అవకాశం ఉంది.. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్/సాయి సుదర్శన్, శుభమాన్ గిల్, రిషబ్ పంత్, కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్/ కుల్దీప్ యాదవ్/నితీష్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్. కాగా ఇంగ్లాండ్ ఇప్పటికే తమ ప్లేయింగ్ 11ను ప్రకటించింది. వారి ప్లేయింగ్ 11 చూసుకుంటే.. బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ ఉన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ భేష్

సీఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు

లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న తెలంగాణ, టీబీఐజీసీ ప్రతినిధులు



**న్యూ ఢిల్లీ, మహా :** తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్2047 విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. 19972007 మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధాన మంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహరచన... వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐజీసీ)ను స్థాపించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు టోనీబ్లెయిర్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానికి సీఎం తెలియజేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ముఖ్య అంశాలను తెలియజేస్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సీఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. "భారత్ ఫ్యూచర్ సిటీ," "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ," "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ" వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలులో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టీబీఐజీసీ ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని పరస్పరం మార్చుకున్నారు. సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఏ.పి.జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టీబీఐజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోషల్‌మీడియాపై సైబర్ నిఘా

- చైల్డ్ పోర్న్ వీడియోలు షేర్ చేస్తోన్న నిందితుల అరెస్టు
- ఐపీ అడ్రస్‌ల ఆధారంగా వారిని అదుపులోకి
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ వెల్లడి

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కొందరు చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్ చేసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తోన్న పలువురిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీ అడ్రస్‌ల ఆధారంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. ఈ కేసు వివరాలను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ మీడియాకు వెల్లడించారు. సీపీయూతో కలిసి సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. చిన్నపిల్లల వీడియోలను అప్‌లోడ్ చేస్తున్నారని గుర్తించారు. కరీంనగర్, జగిత్యాల, వరంగల్, హైదరాబాద్‌లో 15 మంది నిందితులను అరెస్ట్ చేశామని, నిందితులకు 34 కేసుల్లో పాత్ర ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని వెల్లడించారు. సోషల్‌మీడియాపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పూర్తి నిఘా ఉంటుందని తెలిపారు. నిందితులు సెక్సువల్ కంటెంట్‌ను అప్‌లోడ్ చేస్తున్నారని గుర్తించామని, వీరంతా 19 నుంచి 50 ఏళ్ల వయసు ఉన్న వారే ఉన్నారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. బాధితులంతా 6 నుంచి 14 ఏళ్ల వయసు వారేనని, చిన్న పిల్లలకు సంబంధించి అసభ్యకరమైన వీడియోలు, ఫొటోలు పోస్టు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీజీ శిఖా గోయల్ హెచ్చరించారు.



# ఆసుపత్రి నుంచి సోనియా డిశ్చార్జి

- ఉదర సంబంధిత సమస్యతో 15న ఆసుపత్రిలో చేరిక
- ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుల వెల్లడి

**న్యూఢిల్లీ, మహా :** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గురువారం నగరంలోని సర్ గంగా రామ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఉదర సంబంధిత అనారోగ్యానికి చికిత్స పొందిన ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. జూన్ 15న ఉదర సంబంధిత సమస్యతో సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. సర్ గంగా రామ్ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ మాట్లాడుతూ, సోనియా గాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు ధృవీకరించారు. 78 ఏళ్ల సోనియా గాంధీకి చికిత్స అందించిన వైద్యులు డాక్టర్ ఎస్. నూండీ, డాక్టర్ అమితాబ్ యాదవ్, ఆమె పొత్తికడుపు ఇన్ఫెక్షన్‌తో బాధపడ్డారని, మందులతో చికిత్స అందించామని తెలిపారు. "సాధారణ చికిత్సతో ఆమె పరిస్థితి మెరుగుపడింది. తదుపరి చికిత్సను ఔట్ పేషెంట్‌గా కొనసాగిస్తారు, ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తాం" అని వారు వివరించారు.

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఆమె కుమారుడు రాహుల్ గాంధీ నేడు తన 55వ పుట్టినరోజు (జూన్ 19, 1970న జననం) జరుపుకుంటున్న రోజే సోనియా గాంధీ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ కావడం వారి కుటుంబంలో సంతోషం కలిగించింది. వివిధ పార్టీల నాయకుల నుంచి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తగా, తల్లి ఆరోగ్యం మెరుగుపడి ఇంటికి రావడం కుటుంబ సభ్యులకు మరింత ఆనందాన్ని కలిగించింది.

# మెట్రో ఫేజ్-II మంజూరు చేయండి

కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**ఢిల్లీ, మహా :** హైదరాబాద్ మెట్రో ఫేజ్ IIకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్ II అవసరం ఎంతో ఉందని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్ II సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటు రహదారులపై రద్దీ తగ్గుతుందని.. సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌కు తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ II ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్. రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళా డ్రైవర్ సరిత మహిళా లోకానికి ఆదర్శం

## సరితను ఘనంగా సన్మానించిన మంత్రి సురేఖ

**వరంగల్ మహా ;** తెలంగాణ ఆర్టీసీ లో తొలి మహిళా బస్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న సరిత ఈ దేశంలోనే ఎంతోమంది మహిళలకు ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం డ్రైవర్ సరిత జూబ్లీహిల్స్ లోని మంత్రి సురేఖ స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సరితను శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత రాణించాలని అభిలాషించారు. ఈ నేపథ్యంలో సరిత తన కుటుంబ సమస్యలు మంత్రి సురేఖకు నివేదించగా, ఎటువంటి సమస్యలున్న తనను సంప్రదించాలంటూ భరోసా కల్పించారు. దీంతో సరిత మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఐఏఎస్ అరవింద్ కుమార్ పై తెలంగాణ హైకోర్టు సీరియస్

## ఆదేశాలు పాటించకపోతే జైలుకెళ్లాల్సిందే



**మహా :** మూసీ సుందరీకరణలో భూమి కోల్పోయిన వ్యక్తికి ప్రత్యామ్నాయ ప్లాటు కేటాయించడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు ప్రభుత్వ అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను మూడు నెలల్లో అమలు చేయకపోతే రెండు వారాల జైలు శిక్ష తప్పదని అర్వింద్ కుమార్, ప్రసూనాంబలను హెచ్చరించింది. అంతేకాకుండా, జరిమానా కూడా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. బాధితుడికి న్యాయం చేయాలనే ఉద్దేశం లేని అధికారుల తీరును కోర్టు తప్పుబట్టింది. మూసీ సుందరీకరణలో ప్రభుత్వం సేకరించిన భూమికి బదులుగా మరో ప్లాటును ఇస్తామని హామీ ఇచ్చి.. దాన్ని ఉల్లంఘించిన అధికారులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు నెలల్లో కోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే రెండు వారాలు జైలుకెళ్లాల్సి వస్తుందంటూ హైకోర్టు ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, మరో అధికారిణి ప్రసూనాంబలను హెచ్చరించింది. జైలు శిక్షతో పాటుగా జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

మూసీ సుందరీకరణలో భాగంగా సేకరించిన భూమికి ప్రత్యామ్నాయంగా 2016లో కేటాయించిన 666.67 చదరపు గజాల ప్లాటును యజమానికి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కానీ మాట నిలబెట్టుకోలేదు. పైగా కోర్టు ప్రశ్నించిన ప్రతి సారి.. కోర్టు ధిక్కరణను తప్పించుకోవడం కోసం సదరు అధికారులు.. ప్లాటు అప్పగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్తూ వస్తున్నారు తప్ప.. భూమిని కోల్పోయిన వ్యక్తికి న్యాయం చేయాలన్న ఉద్దేశం వారికి ఏమాత్రం లేదని ఈ సందర్భంగా తెలంగాణ కోర్టు అభిప్రాయపడింది. ఇకపై ఇలా కుదరదని కోర్టు స్పష్టం చేసింది. మూడు నెలల్లోపు ప్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోతే దీనికి సంబంధించిన అధికారులు జైలుకెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# జస్టిస్ ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు నిజమే

## త్రిసభ్య కమిటీ నిర్ధారణ

**న్యూఢిల్లీ, మహా :** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో కాలిపోయిన కరెన్సీ నోట్లు బయటపడిన ఘటన వాస్తవమేనని సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య విచారణ కమిటీ తేల్చిచెప్పింది. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానానికి 60 పేజీల సంచలన నివేదికను సమర్పించింది. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయి, ఎలాంటి విధులు కేటాయించబడని జస్టిస్ వర్మను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కమిటీ బలంగా సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని తుగ్లక్ క్రెసెంట్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక బంగళాలోని స్టోర్‌రూమ్‌లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఈ నోట్ల కట్టలు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఆ స్టోర్‌రూమ్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబ సభ్యుల నియంత్రణలోనే ఉండేదని, ఇందుకు తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని కమిటీ స్పష్టం చేసింది. మార్చి 15వ తేదీ తెల్లవారుజామున ప్రమాదంలో దగ్ధమైన నోట్లను అక్కడి నుంచి తొలగించడమే దీనికి ప్రధాన సాక్ష్యమని పేర్కొంది. అంత పెద్ద మొత్తంలో నగదును నివాసంలో ఉంచడం అత్యంత అనుమానాస్పదమని కమిటీ వ్యాఖ్యానించింది. పది రోజుల పాటు 55 మంది సాక్షులను విచారించిన కమిటీ, వారి వాంగ్మూలాలను వీడియో రికార్డింగ్ చేసింది. "గదిలో నేలపై భారీగా రూ.500 నోట్ల కట్టలు పడి ఉన్నాయి. నా జీవితంలో అంత డబ్బు చూడలేదు" అని ఓ కీలక సాక్షి చెప్పినట్లు తెలిసింది. జస్టిస్ వర్మ కుమార్తె, ఆయన వ్యక్తిగత కార్యదర్శి రాజేందర్ సింగ్‌ను కూడా విచారించారు. కాలిపోయిన నోట్ల వివరాలను అగ్నిమాపక సిబ్బంది నమోదు చేయకుండా రాజేందర్ సింగ్ అడ్డుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

మహా పత్రిక
ANN తెలుగు
శుక్రవారం, హైదరాబాద్ | 20-06-2025
WWW.MAHAADAILY.COM





*తెలంగాణలో కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలపై మళ్ళీ ప్రచారం ఊపందుకుంది. కేంద్రం జనగణన షెడ్యూల్ ప్రకటించడంతో.. నియోజకవర్గాల పునర్విభజనపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 సెక్షన్ 26(1) ప్రకారం తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్యను 119 నుంచి 153కు పెంచేందుకు గతంలోనే ప్రతిపాదనలు రూపొందించింది.*

- మహా, ప్రత్యేకం

# తెలంగాణ.. సరికొత్తగా...

## కొత్త నియోజకవర్గాలపై చర్చోపచర్చలు.. జిల్లాల వారీగా పెరుగుదలపై అంచనాలు

### ప్రస్తుత స్థితి:

జనగణన ఆధారం: 2027లో జనగణన పూర్తయ్యాక, కొత్త జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. కేంద్రం ఇప్పటికే జనగణనకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

### ప్రక్రియ:

ఈ పునర్విభజన ఎన్నికల సంఘం ద్వారా నిర్వహించబడుతుంది, ఇందులో జిల్లాల జనాభా, భౌగోళిక అంశాలు, పరిపాలనా సౌలభ్యం వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోబడతాయి. ప్రస్తుతం తెలంగాణలో 33 జిల్లాలు ఉన్నాయి, మరియు నియోజకవర్గాల సంఖ్య 34 పెరగనుండడంతో, జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాల్లో (ఉదా: హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి) కొత్త నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉంది.

### ప్రస్తుత నియోజకవర్గాలు

తెలంగాణలో ప్రస్తుతం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి, వీటిలో 19 షెడ్యూల్డ్ కులాలకు, 12 షెడ్యూల్డ్ తెగలకు కేటాయించబడ్డాయి. ఈ నియోజకవర్గాలు 33 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి.

### హైదరాబాద్:

15 నియోజకవర్గాలు (ఉదా: యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, సనత్‌నగర్)


### రంగారెడ్డి:

7 నియోజకవర్గాలు (ఉదా: శేరిరిలింగంపల్లి, రాజేంద్రనగర్)
మహబూబ్‌నగర్: 7 నియోజకవర్గాలు (ఉదా: జడ్చర్ల, దేవరకద్ర)

### ఇదీ ప్రచారం:

జనాభా ఎక్కువగా ఉన్న అర్బన్ జిల్లాలైన హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, రంగారెడ్డిలలో అదనపు నియోజకవర్గాలు ఏర్పడవచ్చు. గ్రామీణ జిల్లాల్లో (ఉదా: ఆదిలాబాద్, నల్గొండ) కొన్ని నియోజకవర్గాల సరిహద్దులు మారుతాయి. జనాభా తక్కువగా ఉన్న జిల్లాలు (ఉదా: జోగులాంబ గద్వాల, రాజన్న సిరిసిల్ల) పెద్దగా ప్రభావితం కాకపోవచ్చు. జనగణన పూర్తయ్యాక వీటిపై అధికారిక స్పష్టత రానుంది. ప్రస్తుత అంచనాలు ఇలా ఉన్నాయి.






ఉమ్మడి జిల్లాల వారీగా పెరుగుదల అంచనా

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవం





**ఆదిలాబాద్, మహా:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రదనిగా చేయడమే తమ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జ కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రజా సేవ భవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరిపారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. జై కాంగ్రెస్, జై రాహుల్ గాంధీ నినాదాలతో నేతలు హోరెత్తించారు. సీఎం రేవంత్ రెడ్డి గీతాలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ మేరకు కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో పాస్ చేయించి కేంద్రం ఆమోదానికి పంపించేలా రాహుల్ గాంధీ కృషి చేశారని తెలిపారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకంతో పాటు రైతులకు అండగా నిలిచేందుకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయించారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు వంటి పథకాలకు అంకురార్పణ చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వీటికి విజన్ రూపొందించింది రాహుల్ గాంధీ నేనని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యుంటే పాకిస్థాన్ ఇప్పటికే రెండు ముక్కలు అయ్యేదని అన్నారు. ప్రధాని మోదీ పాకిస్థాన్ కు సరెండర్ అయి భారత సైన్యం ఆత్మ స్థైర్యం దెబ్బ తీశారని విమర్శించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా కాశ్మీర్ నుండి కన్య కుమారి వరకు పాదయాత్ర చేపట్టి దేశ ప్రజలకు భరోసా కల్పించారన్నారు. మోడీ దుర్మార్గాలను ప్రశ్నించే మొనగాడు రాహుల్ గాంధీ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్ల తోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం నిలిపివేత

**వరంగల్ మహా;** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పవచ్చు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రస్తుతానికి నిలిపివేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం, ఖర్చుల మధ్య అంతరం నెలకు రూ.9,000 కోట్లకు పెరుగుతుండడంతో కొత్త సంక్షేమ పథకాల అమలును నిలిపివేయనుంది. ఆర్థిక ఒత్తిళ్ల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో రూ. 50,000 నుంచి రూ. 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ పథకం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు సిబిల్ ఓ గ్రహణం అయితే ప్రస్తుతం ఈ పథకాన్ని నిలిపివేయడం అనుకోని విధంగా షాక్ తగిలింది. రాష్ట్ర ప్రభుత్వం మరల ఈ పథకాన్ని ఎప్పుడు ముందుకు తీసుకు వెళ్తుందో వేచి చూడాల్సిందే.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

### జిల్లాలో 1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల రైతు భరోసా నిధులు జమ

### రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం

**వరంగల్ మహా;** రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.

**జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 19 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు**


1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 19 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 1,65,184 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 166 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 148 కోట్ల 65 లక్షల 11 వేల 141 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 1,41,727 మంది రైతులకు 119 కోట్ల 42 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### రక్తదానం చేసిన యూత్ జిల్లా అధ్యక్షులు కొరివి పరమేష్

**వరంగల్ మహా;** భారత దేశ భవిష్యత్తు ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ తో కలిసి వరంగల్ ఎంజీఎం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అనంతరం కొరివి పరమేష్, వారి బృందం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని భవిష్యత్తులో ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత బస్వరాజు శ్రీమన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## శ్రీ ధన మైసమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

### ఆలయ ప్రెసిడెంట్ తోట బాబన్న

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ లోని శ్రీ ధన మైసమ్మ ఆలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించ బడతాయని ఇందుకు భక్తులు ఒక్క రోజు ముందుగానే ఆలయ ప్రెసిడెంట్ గాని, ప్రధాన అర్చకులను సంప్రదించాలని ఆలయ ప్రెసిడెంట్ తోట బాబన్న తెలిపారు. ముఖ్యంగా శ్రీ ధన మైసమ్మ ఆలయంలోని అమ్మవారికి 1 కిలో 121 గ్రాముల వెండి జమ అవ్వడంతో పాటు సూర్య చంద్రులు, అభయ హస్తాలు, మూడు నామాల ఆభరణాలను భక్తితో సమర్పించిన దాతలకు ఈ సందర్భంగా ఆలయ ప్రెసిడెంట్ తోట బాబన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెండిని సమర్పించిన వారిలో టి సత్యనారాయణ, పి శ్రీనివాస్ హైదరాబాద్, టీ కోటేశ్వర్, దిడ్డి రమేష్, వెంకటేశ్వరరావు, డాక్టర్ పి శ్రావణ్ రెడ్డి, విజయ్ కుమార్, శివ నవీన్, లక్ష్మి, రాంప్రసాద్, రాజేష్, అల్లాడి భాస్కర్, రచన, వాణి, శ్రీనివాస్, చిట్టిబాబు రేణుక దంపతులు ఉన్నారని ఆలయ ప్రెసిడెంట్ తెలిపారు.

## దేశానికి దిక్సూచి రాహుల్ గాంధీ

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కితాబు



**షాద్ నగర్, మహా:** భారతదేశానికి దిక్సూచి ఇలాంటివారు రాహుల్ గాంధీ అని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రశంసించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయని కులం పేరిట మతం పేరిట చిచ్చు పెడుతున్నాయని, రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని, అదేవిధంగా దేశ సంపదను విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెడుతున్నారని శంకర్ విమర్శించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టారని దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారని ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. భవిష్యత్తులో భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ లాంటి వారు ఎంతో అవసరమని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. భారత్ జూడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పట్టణంలో ఒకరోజు బస చేయడం ఆయన రావడం కార్యకర్తలకు ఎంతో పండగ లాంటిదని ఇది తమకు స్వాతంత్ర సమరం లాంటిదని ఆరోజును ఎమ్మెల్యే శంకర్ జ్ఞాపకం చేసుకున్నారు. రాహుల్ గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసి ఈ దేశాన్ని కాపాడుకుంటుందని త్యాగాల మయమైన ఈ కుటుంబాన్ని ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. రాహుల్ గాంధీ ఇలాంటి నిస్వార్థపరులైన వారు ఈ దేశాన్ని ఏలితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయం అని స్పష్టం చేశారు.

## స్విమ్మింగ్ పూల్ పనులను త్వరగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్లానిటోరియం, మెట్ల బావిని క్షేత్ర స్థాయిలో పరిశీలన..



**వరంగల్ మహా;** స్విమ్మింగ్ పూల్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల అడ్మిన్ భవన నిర్మిత సైట్ ను , ప్లానిటోరియం తో పాటు నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ , శివనగర్ ప్రాంతం లో గల మెట్ల బావి, చింత గట్టు ప్రాంతంలో గల పద్మశాలి కమ్యూనిటీ హాల్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా స్విమ్మింగ్ పూల్ పనులను వెంటనే పూర్తి చేయాలన్న కమిషనర్ ప్లానిటోరియం పునరుద్ధరణ పనులను పరిశీలించి ఇందులో ఏర్పాటు చేయనున్న మిషనరీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అడ్మిన్ బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించి ఈ ఎన్ సి వద్ద సాంకేతిక అనుమతుల మంజూరు కోసం పంపించడం జరిగిందని అధికారులు తెలుపగా అనుమతులు రాగానే పనులు ప్రారంభించాలని కమిషనర్ సూచించారు. అనంతరం శివ నగర్ లోగల చారిత్రాత్మక మెట్ల బావి కమిషనర్ సందర్శించి నవీకరణ పనులను పరిశీలించారు. చింత గట్టు ప్రాంతం లో నిర్మించనున్న పద్మశాలి కమ్యూనిటీ హాల్ భవన ప్రాంతాన్ని పరిశీలించి స్థలం గుండా వెళుతున్న విద్యుత్ హై టెన్షన్ తీగలను ప్రక్కకు జరుపుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఈ ఈ రవికుమార్, మాధవి లత, డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్, మోజామిల్,హబీబ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## సీకేఎం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ

### టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్

**వరంగల్ మహా;** కొండా దంపతుల ఆదేశం మేరకు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని సీకేఎం ఆసుపత్రి లోని ప్రసవించిన మహిళలకు, గర్భిణీ స్త్రీలకు టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, భాషాపాక సదానందం, ఆధ్వర్యంలో వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీన్న మల్లేశం, పోలేపాక విశాల్ బాబు, కొమ్ము అమర్, పోలేపాక యాకూబ్, గూడ నవీన్, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు గూడ శారద, గూడ రమ్య, తదితరులు, పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా రూ.126.80 కోట్లు జమ

**హన్మకొండ మహా;** హన్మకొండ జిల్లాకు చెందిన రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రూ. 126.80 కోట్లను జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ గురువారం తెలిపారు. వానాకాలం సీజన్లో రైతులకు పంటల సాగుకు మద్దతునిస్తూ జిల్లాకు చెందిన 14 మండలాల రైతులకు రైతు భరోసా పథకం కింద నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. హనుమకొండ జిల్లాలోని 14 మండలాలకు చెందిన 135765 మంది రైతులకు రూ. 126.80 కోట్లను పంటల సాగు కు పెట్టుబడి సహాయాన్ని జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా సమయానికి రైతు భరోసాను జమ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు జిల్లా రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## ఇదా మీ సంస్కారం..!?

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఎమ్మెల్యే ఆగ్రహం



**షాద్ నగర్, మహా:**

దేశంలో ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రాలను నాశనం చేస్తూ, వ్యక్తిగత జీవితాల్లోకి ప్రవేశించి స్వార్థ రాజకీయాలకు తెరతీసి ప్రజా జీవితాలను భంగం చేస్తున్న వారిని ప్రభుత్వం ఉరితీయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతో దుర్మార్గమైనదని ఇదేనా వారి సంస్కారమని ప్రశ్నించారు. దీనిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోబోదని తేల్చి చెప్పారు. చట్టం ప్రకారమే నిందితులు ఎవరైనా ఎంత పెద్ద వారైనా సరే ప్రభుత్వం వదిలిపెట్టబోదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. తమ ప్రభుత్వానికి ఎవరిపై వ్యక్తిగతంగా కక్ష సాధింపులు ఉండవని ఆయన పేర్కొన్నారు. ఏదైనా చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటారని అన్నారు. ఫోన్ టాపింగ్ అంత దుర్మార్గం మరొకటి ఉండదని ఇది పెద్ద నీచమైన సంస్కృతి అని అన్నారు. ప్రజలు ఎంతో నమ్మి విశ్వాసంతో పార్టీల చేతుల్లో ప్రభుత్వాలను పెడతానని ప్రజలను కాపాడాల్సిన పాలకులే దుర్మార్గులు అయితే ప్రజలకు దిక్కెవరని ఇలాంటి చిల్లర పనులు చేసేవారిని ఉరితీయాలని ఎమ్మెల్యే కరాకండిగా చెప్పారు. రోడ్డుపై ఉండే చిల్లర గాళ్ల కన్నా అధ్వానంగా గత పాలకులు వివరించారని ఇలాంటి నిజమైన దుర్మార్గ సంస్కృతిని ఎవరు ఉపేక్షించబోరని ఎమ్మెల్యే అన్నారు. మనం తప్ప మరొకరు పాలించకూడదన్న శాడిజం, అహంకారంతో ప్రజల ఫోన్లను ట్యాపింగ్ చేసి చివరకు వారు తవ్వుకున్న గోతిలోనే పడ్డారని అన్నారు.

**పదేళ్లు పాలించి ఆ చిల్లర భాష ఏంటి..!?**

పదేళ్లు పరిపాలన సాగించి ఇప్పుడు ప్రజలు మెచ్చని విధంగా చిల్లర భాషను వాడడం అవివేకం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేటీఆర్ తీరుపై ధ్వజమెత్తారు. రోడ్లపై చిల్లర గాళ్ళ కన్నా అధ్వానంగా కేటీఆర్ మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు. చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే విధంగా కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్న చిల్లర భాషను చూస్తే ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. చేసిన తప్పుడు పనులకు ప్రజలు గద్దెను దించి కూర్చోబెడితే ఇంకా అతనిలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. ఇలాంటి చిల్లర భాషలకు త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు స్వార్థ రాజకీయాలను కక్ష సాధింపులను ప్రోత్సహించదని నిష్పక్షపాతమైన పాలనను కొనసాగుతుందని గుర్తు చేశారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పై దౌర్జన్యం చేసి ఆయన బెడ్ రూమ్ లోకి వెళ్లి మరీ పోలీసులు లాక్కొచ్చారని, ఆ తర్వాత ఎన్నో నిర్బంధాలు జైలు చూపించారని, అదేవిధంగా ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్ల కూడా అదే విధంగా వ్యవహరించారని, ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారి ఇండ్ల కి టికీలను తలుపులను పగులగొట్టి మరి పోలీసులు అరాచకం సృష్టించారని, ఇంకా మరెందరో ప్రతిపక్ష విపక్ష నాయకులు కార్యకర్తల పట్ల అక్రమ కేసులు విధించి జైలు పాలు చేశారని కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ విధంగా వ్యవహరించబోరని అన్నారు. తప్పులు చేసిన వారు చట్టపరంగానే శిక్షించబడతారని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి చెన్నయ్య జంగా నరసింహా యాదవ్, మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి, పురుషోత్తం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బాలరాజ్ గౌడ్ చంద్రశేఖర్ జమ్రుద్ ఖాన్ ఇబ్రహీం మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, బసవమప్ప, జాంగారి రవి, వర్ద ఐటిఐరాజు, కొత్తపేట ఉస్మాన్, లింగారెడ్డిగూడెం అశోక్ పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

### బీజేపీ నేతలు

**షాద్ నగర్, మహా:** రంగారెడ్డి జిల్లా:కొందుర్గు మండలంలో, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, కేవలం అర్హులకే ఇళ్లు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కొందుర్గు మండల తహసిల్దార్, ఎంపీడీవోలను కోరారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో అధికారులులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ... నిరుపేదలకు ఇళ్లు నిర్మించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ వేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం తమ అనుయాయులకు మాత్రమే ఇళ్లు కేటాయించడం సరికాదని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి, వారికే ఇళ్ల కేటాయింపు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులకు ఇళ్లు కేటాయించే వరకు బీజేపీ పోరాడుతుందని హెచ్చరించారు. ఇళ్ల కేటాయింపులో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, లేనిపక్షంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని బాబయ్య పేర్కొన్నారు.

## ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

### జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరు కార్యాలయంలో, వైద్య ఆరోగ్య మరియు ఆయుష్ శాఖల సమన్వయంతో యోగా దినోత్సవం అవగాహన పోస్టర్ ను, రంగారెడ్డి జిల్లా డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా వెంకటేశ్వర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యోగా ప్రాధాన్యతను వివరిస్తూ శారీరకంగా మానసికంగా సంపూర్ణ, ఆరోగ్యానికి యోగాభ్యాసం సులువైన సాధనమని, యోగాలో ప్రశాంతత, విశ్రాంతి లభించడమే కాక మానసిక ఆరోగ్యము మెరుగవుతుందని, క్రమం తప్పని వ్యాయామంతో గుండె జబ్బులను దూరంగా ఉండవచ్చని, వెన్నుముక, కండరాలు బలోపేతం అవుతాయని, రక్త ప్రసరణ సక్రమముగా జరుగుతుందని, జూన్ 21 అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో యోగా పై అవగాహన మరియు ఆసనాలు ప్రదర్శించబడతాయి. గచ్చిబౌలి స్టేడియంలో భారీ ఎత్తున యోగా దినోత్సవం వేడకలు జరపబడతాయని, రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం, హెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు, ఆయుష్ వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు

### పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు




**వరంగల్ మహా;** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో బిజెపి నాయకులు, యూత్ సభ్యులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం 26 డివిజన్ లోని లక్ష్మీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో బిజెపి ఓబీసీ మోర్చా గిర్మాజీ పేట్ మండల అధ్యక్షులు ముత్తినేని లక్ష్మణరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ తో పాటు స్టేషనరీ వస్తువులను అలాగే పండ్లు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నేత ఎర్రబెల్లి వినీత్ కుమార్ బిజెపి జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థ ప్రజా సేవకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, యూత్ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు యస్ .సి. మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, మండల అధ్యక్షులు సీత. నాగరాజు,ఆడెపు ప్రసాద్, వంగళ .శ్రీనివాస్, చింతం మహేందర్ ,వంగరి కేశవ్, దొడ్డ. ప్రశాంత్,కుడికాల.కిషన్ , భీం.నవీన్ ,పేరాల భాస్కర్, రామ.నాగార్జున,మారుమూళ్లప్రవీణ్,మంతెన అనిత ,రాయబరపు సంతోష్, రమేష్,నగేష్ ,సుమన్ తదితరులు పాల్గొన్నారు

మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | జిల్లా వార్తలు | DISTRICT NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 20-06-2025

ANN తెలుగు

## రాకపోకలకు ఇబ్బంది కలగకుండా

# ఇసుకను తొలగించాలి

### మున్సిపల్ అధికారులను కోరిన పసుల నరేష్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద, సాగర్ రహదారిపై ఇసుక పేరుకుపోయి తరచూ ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో, గత వారం రోజుల కింద కురిసిన భారీ వర్షాలకు వరద రావడంతో సాగర్ రహదారి గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద, ఇసుక రహదారిపై పూర్తిగా పేరుకుపోవడం జరిగింది. దీంతో మోటర్ సైకిల్ లు తరచూ ఇసుకలో ఇరుకపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు.

**డ్రైనేజ్ పొంగడంతో రాకపోకలకు ఇబ్బందులు...**

ఇదే మున్సిపాలిటీ పరిధిలోని మరొక రోడ్డు ఆయన ఇబ్రహీంపట్నం నాగంపల్లి రోడ్డులో డ్రైనేజీ పొంగడంతో రోడ్డుపై మరుగు నీరు పారుతూ వెళ్తుంది. దీంతో దుర్వాసన రావడం, రోడ్డుపై పేరుకుపోయిన ఇసుకతో, వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ అధికారులపై మండిపడుతున్నారు. అలాగే

**రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఇసుకను తొలగించాలి...**

స్థానికులు, వాహనదారులు పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు సమస్యల పై దృష్టి పెట్టి, ఈ యొక్క ఇసుకను రోడ్డుపై నుంచి తొలగించి, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనదారుడు పసుల నరేష్, మున్సిపల్ అధికారులను కోరారు.

## పట్నంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

- **కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిరంతర కృషి**
- **యువత రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి**



**రంగారెడ్డి జిల్లా మహా:** అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు సంబరాలు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మహిపాల్ హాజరై కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సంబరాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాహుల్ గాంధీని అనుసరిస్తూ యువత రాజకీయాలలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, జిల్లాలో రైతు భరోసా ప్రతి రైతుకు చేరడం సంతోషంగా ఉందని, ఇంకా ఎవరికైతే అందని రైతుల ఉన్నారో, వారికి త్వరలో వారి ఖాతాలో జమ అవుతాయని, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలపడం జరిగిందని, రైతులు ఎవరు కూడా చింతించవద్దని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజల సమస్యలు, రైతు పట్ల నిరంతరం కృషి చేస్తుందని పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండాల శంకర్, ఒంగేటి తిరుమల్ రెడ్డి, మంకాల శేఖర్ రెడ్డి, దూసరి మురళి, పెద్దగారి శ్రీకాంత్, పిట్టల యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం సమర్థవంతంగా అమలు చేయాలి

- **రెవెన్యూ సదస్సుపై ఆర్డీఓ తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్**
- **పొరపాట్లకు తావివ్వకుండా చూడాలి**
- **పెండింగ్ దరఖాస్తులపై దృష్టి కేంద్రీకరించాలి: జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే సంబంధిత వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, రెవెన్యూ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సి నారాయణ రెడ్డి భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ, నిర్ణీత గడువు లోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. భూభారతి చట్టంపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే దరఖాస్తులను సకాలంలో, సులభంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న మండలాల్లో వెంటనే పరిశీలించి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని, లేనియెడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీవోలు, తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాలుగా అమ్రాబాద్ మండలానికి పట్టిన గ్రహణం తొలగాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అమ్రాబాద్ మెయిన్ రోడ్లు వేయాలని నిరసన వ్యక్తం చేస్తే అరెస్టులా అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అధికారులను ప్రశ్నించారు. దశాబ్దాల కాలం నుండి అభివృద్ధికి నోచుకోని అమ్రాబాద్ మండల కేంద్రంలోని రహదారి పనులు పూర్తి చేయాలని, బిజెపి ఆధ్వర్యంలో శిలాఫలకం వద్ద హోమంతో ?, వినూత్నంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... దశాబ్దాలుగా అమ్రాబాద్ మండలానికి పట్టిన గ్రహణం తొలగాలని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, హోమ కార్యక్రమం చేయడానికి సిద్ధపడే క్రమంలో బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో అభివృద్ధిని అడ్డుకోకూడదని, మండలం అభివృద్ధి చెందాలని భారతీయ జనతా పార్టీ కోరుకుంటుందని, ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమం చేయడానికి బిజెపి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉంటారని, ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని బిజెపి తరపున ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రోడ్డు పనులు పూర్తిచేసే ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ప్రజా అభివృద్ధిని కోరుకుని ప్రభుత్వంగా కొనసాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగిడిపాల అనిల్, బిజెపి జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్, నోముల పరమేష్ గౌడ్, మాధగోని సతీష్ కుమార్ గౌడ్, ఎర్రగిన్నెల వెంకటేష్ చారి, జంపుల క్రాంతి, నోముల రమేష్ గౌడ్, రాసమెల్ల సాయి శంకర్, సందీప్ యాదవ్, ఉప్పల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, మహా :** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,అలింకో సంస్థ సహాయంతోదివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణి శిభిరాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటవాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామన్నారు. జైపాల్ రెడ్డి దివ్యాన్ గుడు అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. అలీంకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ లి భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాన్గులకు ఉప కరణాలు అందచేశారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, ఆలిం కో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ రాజన్ శెట్టి పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు

**కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ**

**కాటారం, మహా :** గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువకులు బానిసలు కావద్దని కాటారం డిఎస్పి ఏ సూర్యనారాయణ అన్నారు. ఇటీవల నూతనంగా డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పి సూర్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ నెలలో మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద గోదావరిలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన ఆరుగురి కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద సూచన/హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోవు వర్షాకాలంలో గోదావరిలో నదీ ప్రవాహ తీవ్రత లోతు ఎక్కువ ఉంటుందని గోదావరిలోకి ఎవరు ఈతకు వెళ్లొద్దని, అలాగే జాలర్లు అప్రమత్తంగా ఉండాలని డి ఎస్ పి తెలిపారు. మండల పరిధిలోని జాతీయ,రాష్ట్ర రోడ్లమీద పశువులని (ఆవులు/గేదెలు) విడిచిపెట్టరాదని, అలా చేస్తే వాటిని గ్రామపంచాయతీ ద్వారా స్వాధీనం చేసుకొని గోశాలకు తరలిస్తామని తెలిపారు. ట్రాక్టర్లను, బైకులను ఇతర మోటార్ వాహనాలను మైనర్లకు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రుల మీద వాహన యజమానుల మీద కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. మత్తు పదార్థాలైన గంజాయి, గుడుంబాలకు యువతరం దూరంగా ఉండాలని, ఒకవేళ గంజాయి సేవిస్తే వాళ్లపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు

**కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ**

**కాటారం, మహా :** గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువకులు బానిసలు కావద్దని కాటారం డిఎస్పి ఏ సూర్యనారాయణ అన్నారు. ఇటీవల నూతనంగా డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పి సూర్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ నెలలో మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద గోదావరిలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన ఆరుగురి కుటుంబ సభ్యులకి సంతాపం తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద సూచన/హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోవు వర్షాకాలంలో గోదావరిలో నదీ ప్రవాహ తీవ్రత లోతు ఎక్కువ ఉంటుందని గోదావరిలోకి ఎవరు ఈతకు వెళ్లొద్దని, అలాగే జాలర్లు అప్రమత్తంగా ఉండాలని డి ఎస్ పి తెలిపారు. మండల పరిధిలోని జాతీయ,రాష్ట్ర రోడ్లమీద పశువులని (ఆవులు/గేదెలు) విడిచిపెట్టరాదని, అలా చేస్తే వాటిని గ్రామపంచాయతీ ద్వారా స్వాధీనం చేసుకొని గోశాలకు తరలిస్తామని తెలిపారు. ట్రాక్టర్లను, బైకులను ఇతర మోటార్ వాహనాలను మైనర్లకు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రుల మీద వాహన యజమానుల మీద కేసు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. మత్తు పదార్థాలైన గంజాయి, గుడుంబాలకు యువతరం దూరంగా ఉండాలని, ఒకవేళ గంజాయి సేవిస్తే వాళ్లపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సి ఐ రామచంద్ర రావు, మహాదేవపూర్ ఎస్సై 2 నాందేవ్ పి ఎస్ ఐ సాయి శశాంక్ పాల్గొన్నారు.




## హైకోర్టు స్టే ను పట్టించుకోని టీఎస్పీడీసీఎల్ అధికారులు



**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో సర్వే నంబర్ 55 లో 5 ఎకరాల 8 గుంటల భూమి మాల కులస్థులకు చెందిన భూమిగా వారు తెలిపారు. ఈ భూమిని మాల కులస్తులు దాదాపు 1955 సంవత్సరం నుండి సాగు చేసుకుంటున్నారని కాలక్రమేనా ఆ భూమిని మాల కులస్తులు ఇండ్ల స్థలాలకు కేటాయించు కున్నారు. 1994 సంవత్సరంలో అప్పుడు ఉన్న టి డి పి ప్రభుత్వానికి మాల కులస్తులు కొందరు ఇండ్ల స్థలాలకు అర్జీ పెట్టుకోగా గీసుగొండ తహశీల్దార్ కార్యాలయం నుండి మాల కులస్థులకు ఇండ్లు లేనివారికి 100 గజాలుగా నిర్ణయించుకొని పట్టాలను కూడా పొందారు. అందులో కొందరు ఇండ్ల నిర్మాణాలను కూడా చేసుకున్నారు. కాగా ఈ భూమిలో మాల కులస్తులకు ఎలాంటి సమాచారం లేకుండా టి ఎన్ పి డి సి ఎల్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు పనులు ప్రారంభించగా ఈ విషయాన్ని మాల కులస్థులు తెలుసుకొని దీనిపై హై కోర్టు ను ఆశ్రయించి స్టే విధిస్తూ ఈ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని విద్యుత్ శాఖ అలాగే జిల్లా కలెక్టర్ అలాగే ఎస్ఇ టి ఎన్ పి డి సి ఎల్ అలాగే డిఇ టి ఎన్ పి డి సి ఎల్, రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అలాగే ఆర్ డి ఓ తో పాటు ఎమ్మార్వో వీరందరికి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన స్టే కాపీ లను పంపడం జరిగింది. అయినప్పటికీ టి ఎన్ పి డి సి ఎల్ అధికారులు హై కోర్టు స్టే ని ధిక్కరించి గురువారం ఆ భూమిలో బోరు వేయడం జరిగింది. స్థానిక మాల కులస్థులు సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకుని బోరు వేయడం ఆపమని కాంట్రాక్టర్ కి చెప్పిన వినకపోవడంతో 100 డయల్ కు ఫోన్ చేసి సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే బోరు వేసే వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. హై కోర్టు స్టే ని ధిక్కరించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గీసుగొండ పోలీసులకు మాల కులస్తులు బందెల మల్లికార్జున్, బందెల శ్రీధర్, బందెల అరుణ్ కుమార్, మద్దెల క్రాంతి కుమార్, బందెల రాజశేఖర్, సిరిమిల్ల శరత్ చంద్ర, బందెల వంశీ, బందెల రణధీర్, బందెల రమేష్, కొత్త శివశంకర్, తదితరులు ఫిర్యాదు చేశారు.

## ఆపదలో అండగా వ్యాక్ ఫౌండేషన్

- **బీజేపీ బూత్ అధ్యక్షునికి ఆర్థిక సహాయం**
- **డాక్టర్ వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం కాశిబుగ్గ లోని 21వ డివిజన్ బిజెపి 71వ బూత్ అధ్యక్షులు దేవులపల్లి రాకేష్ కు ఇటీవల వారి భార్య సీకేఎం ఆసుపత్రి లో డెలివరీ అయ్యారు. ఈ సందర్భంగా తల్లి బిడ్డ ఆరోగ్య ఖర్చుల కోసం వ్యాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 ఆర్థిక సహాయం గా డాక్టర్ వన్నాల వెంకటరమణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా డాక్టర్ వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా దాదాపు 600 పైనే కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు కూడా చేయించడం జరుగుతుందని అలాగే తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయాన్ని అందించడం తోపాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని డాక్టర్ వన్నాల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, మండల కార్యదర్శి గాదె భిక్షపతి,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎస్సార్ వెంట భూపాలపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మినీ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**

భూపాలపల్లి పట్టణం కేంద్రంలోనీ సుభాష్ కాలనీలో గల టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ 4 కోట్లు వ్యయం తోమినీ స్టేడియం నిర్మాణ పనులకు ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ ఈ స్టేడియంను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ స్టేడియం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు,సంబంధిత అధికారులకు సూచించారు.

## మేడి గడ్డ మృతుల కుటుంబాలకు మాల మహానాడు సహాయం



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద గోదావరి నదిలో మరణించిన పట్టి మధుసూదన్,శివమనోజ్, తోగరి రక్షిత్,కర్మల సాగర్, పసుల రాహుల్ ఆరుగురు వ్యక్తుల మృతుల కుటుంబాలకు మాల మహానాడు రాష్ట్ర శాఖ మాల మహానాడు రాష్ట్ర నాయకులు కందుగుల రాజన్న, టీం ఆధ్వర్యంలో గురువారం పెద్దకర్మ రోజున 50 కిలోల బియ్యాన్ని,ఆర్థిక సహాయం అందించారు. ఆరుగురు మాల యువకులు చనిపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎవరికి కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. మాలల ఐక్యత కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ మాలలకు ఎక్కడ అన్యాయం జరిగిన మాల మహానాడు ప్రశ్నిస్తూ ఉంటుందని మాల మహానాడు రాష్ట్ర నాయకులు కందుగుల రాజన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రిటైర్డు డీఎస్పీ దామెర నర్సయ్య, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, రిటైర్డు ఈఈ బందేల భద్రయ్య,డిఈఈ గద్దె నరసయ్య,మాలమహానాడు పొలిట్ బ్యూరో సభ్యులు, బుర్రి శివరాజ్ ,రాష్ట్ర నాయకులు పిక కిరణ్ ,బండి రాజయ్య ,బోడ బాపు పాల్గొన్నారు.

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ మహా;** పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. యూనిట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో వరంగల్ కమిషనరేట్ కు చెందిన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్ల తో పాటు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించబడుతాయి. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్,, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో తోపాటు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ లో ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించబడుతుంది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలరని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్ అదనపు డిసిపి రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్ తో పాటు, జోనల్ కు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ షట్‌డౌన్!

ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇరాన్ ఇంటర్నెట్ సర్వీసుల సామర్థ్యాన్ని పరిమితం చేస్తూ ఇటీవల దేశవ్యాప్తంగా దాదాపు ఇంటర్నెట్ బ్లాక్అవుట్ (ఇంటర్నెట్‌లో తీవ్ర అంతరాయంపూర్తి బ్లాక్అవుట్ కాదు)ను ఎదుర్కొంది. ఇజ్రాయెల్ సైబర్ దాడులకు పాల్పడుతుందని, అందుకు ప్రతిస్పందనగా ప్రభుత్వం ఈ మేరకు ఇంటర్‌నెట్‌ను పరిమితం చేస్తూ ఉద్దేశపూర్వకంగా నిర్ణయం తీసుకున్నట్లు మీడియా నివేదికలు సూచిస్తున్నాయి.ఇరాన్ ప్రభుత్వ నిర్ణయం ద్వారా వీపీఎన్(వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్) సేవలు ప్రధానంగా ప్రభావితమయ్యాయి. తప్పుడు సమాచారం వ్యాప్తిని అణచివేయాలని దాంతోపాటు సైబర్ దాడులను అరికట్టాలని ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు కొన్ని సంస్థలు తెలిపాయి. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ కనెక్టివిటీని ట్రాక్ చేసే కంపెనీలు కెంటిక్, నెట్‌బ్లాక్స్‌ను ఉటంకిస్తూ ఎన్‌బీసీ తెలిపిన నివేదిక ఆధారంగా ఇరాన్ స్థానిక కాలమానం ప్రకారం జూన్ 17, సాయంత్రం 5:30 గంటలకు ఇంటర్నెట్ సేవలు పరిమితమయ్యాయి. ఇది పూర్తిగా బ్లాక్అవుట్ కాదు. విదేశీ వెబ్‌సైట్‌లకు కనెక్ట్ అయ్యేందుకు అనుమతించే వీపీఎన్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. వ్యక్తిగత సమాచారాన్ని లీక్ చేస్తారనే ఆందోళనలతో వాట్సప్ వంటి యాప్‌లను ఉపయోగించకుండా ఉండాలని ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది.

**ఇదే మొదటిసారి కాదు..**


ఇరాన్ ప్రభుత్వం ఇంటర్నెట్‌ను నిలిపివేయడం లేదా ప్రజలు ఇంటర్నెట్ సేవలను యాక్సెస్ చేయకుండా నిరోధించడం ఇది మొదటిసారి కాదు. 2019లో దేశంలో నెలకొన్న అంతర్యుద్ధం కారణంగా వరుసగా ఆరు రోజుల పాటు పూర్తిగా లాక్‌డౌన్ విధించింది. అప్పుడు 100 మందికి పైగా మృత్యువాత పడ్డారు.
ఇజ్రాయెల్‌పై దాడుల తర్వాత 220 మందికి పైగా మరణించారని ఇరాన్ చెబుతుండగా, ప్రతీకార దాడుల్లో 24 మంది మరణించారని ఇజ్రాయెల్ చెబుతోంది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్లను కూడా ఇరాన్ నిలిపేసింది. ప్రజలు తమ డివైజ్లలో కొత్త యాప్‌లను డౌన్‌లోడ్, ఇన్‌స్టాల్ చేసుకోకుండా నిషేధం విధించింది. అదే సమయంలో వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్స్ ఇప్పటికే ఉన్న డివైజ్లలో పూర్తిగా నిరుపయోగంగా మారాయి. ఇరాన్ నేషనల్ ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్‌లో భాగమైన ప్రభుత్వం ఆమోదించిన సైట్లు అందుబాటులో ఉన్నాయి.

# ఈవీ కారు ధరలో రూ.4.4 లక్షలు డిస్కౌంట్

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా భారత ఆటోమోటివ్ వినియోగదారులకు ఆఫర్లు ప్రకటించింది. భారత్‌లో కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించి ఆరేళ్లు అవుతున్న నేపథ్యంలో ఎంజీ సంస్థ తన జెడ్‌ఎస్ ఈవీ మోడల్‌పై గణనీయమైన ధర తగ్గింపును అందిస్తున్నట్లు తెలిపింది. లిమిటెడ్ టైమ్ యానివర్సరీ ఆఫర్లో భాగంగా జెడ్‌ఎస్ ఈవీ ఇప్పుడు రూ.16.75 లక్షల ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధరతో లభిస్తుందని పేర్కొంది. ఎంజీ జెడ్‌ఎస్ ఈవీ వేరియంట్లను అనుసరించి ఎక్స్‌షోరూమ్ ధరల్లో మార్పులు ప్రకటించింది. దాంతో ఎసెన్స్ వేరియంట్‌పై అత్యధికంగా రూ.4,44,000 వరకు రాయితీ పొందవచ్చని ఎంజీ తెలిపింది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ క్లీన్ మొబిలిటీని ప్రోత్సహించేలా వినియోగదారులకు ఈ ప్రత్యేక ధరలను అందిస్తున్నట్లు తెలిపింది.




# అమ్మో.. ఆయన మాటలు నిజమౌతాయా?




ఓ వైపు బంగారం ధరలు అంతకంతకూ పెరుగుతూ రూ.లక్షను (10 గ్రాములకు) చేరుకుంటే ఇంకో వైపు మరో విలువైన లోహం వెండి కూడా రికార్డుల మోత మోగిస్తోంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య తీవ్ర ఘర్షణల నేపథ్యంలో వెండి, బంగారం ధరల ర్యాలీ కొనసాగింది. ముఖ్యంగా వెండి ధర గత ఆల్‌టైమ్ గరిష్టం రూ.1,08,100ను అధిగమించింది. ఢిల్లీ మార్కెట్లో రూ.1,000 పెరిగి రూ.1,08,200 స్థాయికి చేరుకుంది. మరోవైపు 99.9 శాతం స్వచ్ఛత బంగారం రూ.1,00,710 స్థాయిని తాకింది. రూ.540 లాభపడింది. 'అంతర్జాతీయ మార్కెట్లో 2012 ఫిబ్రవరి తర్వాత మొదటిసారి 37 డాలర్లను వెండి అధిగమించింది. ఈ నేపథ్యంలో ప్రసిద్ధ 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత రాబర్ట్ కియోసాకి మాటలపై అటు ఇన్వెస్టర్లతో పాటు ఇటు సామాన్య జనంలోనూ చర్చ సాగుతోంది. అమ్మో బంగారం అంత పెరిగింది... ఇంత పెరిగింది.. అని చర్చించుకుంటున్న జనం ఇప్పుడు పెరుగుతున్న వెండి ధరలను చూసి నోరెళ్లబెడుతున్నారు. ఆర్థిక అంశాల్లో ఎప్పటికప్పుడు తన అంచనాలను వెల్లడించే రాబర్ట్ కియోసాకి ఇటీవల వెండి గురించి సంచలన అభిప్రాయం ప్రకటించారు. కిలో వెండి ధర రూ.2 లక్షలకు చేరొచ్చని కియోసాకి అభిప్రాయపడ్డారు.

ఇటీవలి ఆర్థిక అస్థిరత, స్థిరమైన ఆస్తులకు పెరుగుతున్న డిమాండ్ గురించి ప్రస్తావిస్తూ కియోసాకి వెండిని దాని పారిశ్రామిక ఉపయోగం, ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా రక్షణ కవచంగా ఉదహరిస్తూ "నేడు ప్రపంచంలోనే భలే మంచి బేరం" అని అభివర్ణించారు. అంటే వెండి ఇప్పుడే కొనుక్కోండి.. రాబోయే రోజుల్లో కొనడం కష్టమవుతుందన్న భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ.1.06 లక్షలుగా ఉండగా, వెండి ఇప్పటికే గత ఏడాదిగా అద్భుతమైన లాభాలను చవిచూసింది. ఆర్థిక విశ్లేషకులు ఆచితూచి ఆశావహంగా ఉన్నారు. కొంతమంది కియోసాకి అంచనాను తీవ్రమైనదిగా భావిస్తుండగా, మరికొందరు ఆయనతో ఏకీభవిస్తున్నారు. ఇందుకు ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన సాంకేతికతలలో పెరిగిన వెండి వినియోగం, అలాగే పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలను ఎత్తి చూపుతున్నారు. వెండి జోరు నిజమే కానీ ఏకంగా రూ.2 లక్షలకు చేరుతుందా అన్నదానిపై 'దీనికి కొన్ని తీవ్రమైన కారణాలు ఉండవచ్చు' అని ముంబైకి చెందిన కమోడిటీస్ స్ట్రాటజిస్ట్ మీరా దేశ్ పాండే అన్నారు.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!

**బెంగళూరు:**



మీరు ఐటీ ఉద్యోగులా?. ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో గుదిబండ పెట్టనున్నాయి. త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటూ మీడియా సంస్థ డక్కన్ హెరాల్డ్ ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది.

అయితే, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పనిగంటల్ని పెంచి ఉద్యోగుల హక్కుల కాలరాజేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నాయి. పనిగంటలు పెంచడం వల్ల ఉద్యోగులు తమ హక్కులపై ప్రతికూల ప్రభావంతో పాటు పర్సనల్ లైఫ్, ప్రొఫెషనల్ లైఫ్‌కు విఘాతం కలుగుతోందని అంటున్నారు.

ప్రస్తుతం కర్నాటకలో సెక్షన్7,కర్ణాటక షాప్స్, కమర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1961 ప్రకారం.. 9 పని గంటలు కొనసాగుతున్నాయి. పండగలు, పబ్బాలు వంటి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కనీసం సంవత్సరంలో ఏదైనా మూడు నెలల్లో ఉద్యోగులతో అదనంగా 10 గంటలు పనిచేయించుకోవచ్చు. ఈ పనిగంటలు 50 గంటలు మించకూడదు.

కానీ కర్ణాటక ప్రభుత్వం తాజాగా కొత్త పనిగంటల ప్రతిపాదనలు తెరపైకి తెరపైకి తెచ్చినట్లు డెక్కన్ హెరాల్డ్ హైలెట్ చేసింది. ఉద్యోగులు ఇకపై 10 పని గంటలు, అదనంగా 12 గంటలు పనిచేయించుకుంటే ఎలా ఉంటుందా? అనే దిశగా ప్రభుత్వం కార్మికశాఖ, ఐటీ రంగ నిపుణులతో చర్చలు జరుపుతోంది. ఫలితంగా ప్రత్యేక సందర్భాలలో అదనంగా చేసే పనిగంటలు 50 నుంచి ఏకంగా 140 గంటలు చేరుకోనున్నాయి.

కర్ణాటకతో పాటు ఏపీలో కూటమి ప్రభుత్వంపై సైతం పనిగంటల్ని పెంచే ప్రతిపాదనలు తెరపైకి తెచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేయడంతో పాటు ఇన్వెస్టర్లను ఆకట్టుకునేలా తొమ్మిది పనిగంటల్ని పది పనిగంటలు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది.

ఉద్యోగులకు, సంస్థలకు లబ్ధి చేకూరేలా కార్మిక చట్టాల్ని మార్చే యోచనలో ఉందని డక్కెన్ హెరాల్డ్ తన కథనంలో ప్రస్తావించింది. అంతేకాదు పనిగంటలు పెంచి పనిచేసే ప్రాంతాల్లో రాత్రి వేళ పనిదినాల్లో మహిళలకు వెసులు బాటు కల్పించడంతో పాటు రవాణ, భద్రత, సెక్యూరిటీ, లైటింగ్ మెరుగుపరుచుకునే దిశగా చర్యలు తీసుకోనుందని వెల్లడించింది.

పని గంటలను పొడిగించాలనే ప్రభుత్వ ప్రణాళికను కర్ణాటకలోని అనేక కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. బుధవారం, రాష్ట్ర కార్మిక శాఖ పరిశ్రమ, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని నిర్వహించి చట్టానికి సాధ్యమయ్యే సవరణపై చర్చించింది.

కర్ణాటక రాష్ట్ర ఐటీ/ఐటీఈఎస్ ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) సమావేశంలో పాల్గొని ఈ ఆలోచనను స్పష్టంగా వ్యతిరేకించింది. కేఐటీయూ ఈ ప్రతిపాదనను బానిసత్వంగా అభివర్ణించింది. కార్మికుల ఆరోగ్యం, పనిజీవిత సమతుల్యత, ఉద్యోగ భద్రతకు హాని కలిగిస్తుందని పేర్కొంది. పనిగంటల విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనల్ని టెక్నాలజీ రంగ ఉద్యోగులు వ్యతిరేకించాలని, వారికి అండగా నిలవాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.

పనిగంటలు పెరిగితే భారీ ఎత్తున ఉద్యోగుల తొలగింపులు.. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# లాడెన్‌ను అంత తేలికగా మరిచిపోయారా?



పహల్గాం ఘటన తర్వాత.. భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు తన మధ్యవర్తిత్వంతోనే చల్లారాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్న మ్యాటర్ తెలిసిందే. అంతేకాదు.. అందుకు సహకరించారంటూ పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను వైట్‌హౌజ్‌కు ఆహ్వానించి మరీ భోజనం పెట్టారు. ఈ పరిణామంపై తిరువనంతపురం(కేరళ) కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వ్యంగ్యంగా స్పందించారు.
"పాకిస్తాన్ అనేది గతంలో ఒసామా బిన్ లాడెన్‌ను తమ సైనిక శిబిరం సమీపంలో దాచిన దేశం. అలాంటి దేశానికి చెందిన సైన్యాధిపతికి అమెరికా అధ్యక్షుడు ఆతిథ్యమివ్వడం విడ్డూరం. ఈ పరిణామం.. బహుశా అమెరికా ప్రజలు ఒసామాను మరిచిపోయారా? అనే సందేహాన్ని కలిగిస్తోంది" అని థరూర్ వ్యాఖ్యానించారు.

.. పాక్ ప్రతినిధి బృందాన్ని కలిసిన కొంతమంది అమెరికా సెనేటర్లు, కాంగ్రెస్‌మెన్లు ఉన్నారు. కానీ ఒసామా బిన్ లాడెన్ అనే పేరును అమెరికన్లు అంత త్వరగా మరచిపోయి ఉండరని నేను అనుకోను. ఇది అమెరికన్లకు అంత సులభంగా మరిచిపోలిగిన విషయమైతే కాదు. పాక్ లాడెన్‌ను తన ఆర్మీ శిబిరం దగ్గర దాచిన విషయంలో బాధ్యత వహించాల్సిందే. వారు(పాక్) అమెరికా చరిత్రలోనే అతి పెద్ద ఉగ్రదాడికి కారణమైన వ్యక్తిని రహస్యంగా దాచారు. పైగా భారత్‌పై ఉగ్రదాడులకు కూడా ప్రోత్సాహం ఇస్తూ ఉన్నారు.

.. కనీసం ఈ సమావేశాన్ని ఉపయోగించుకుని అయినా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. పాక్ ఆర్మీ చీఫ్‌ను హెచ్చరించి ఉండాలి. వాళ్ల దేశం నుంచి ఉగ్రవాదులను ఆర్థికంగా, సాయుధంగా, శిక్షణ ఇచ్చి మరీ భారత్‌కు పంపడం మంచిది కాదని చెప్పి ఉండాలి. మందు, విందుతో పాటు పాక్ ఆర్మీ చీఫ్‌కు అమెరికా సెనేటర్లు, కాంగ్రెస్‌మెన్లు ఈ విషయాలన్నీ చెప్పి ఉండాలి. ఎందుకంటే ఇదంతా అమెరికా ప్రయోజనాలకు సంబంధించిన అంశం కూడా" అని థరూర్ ఖ్యానించారు. పహల్గాం దాడి తర్వాత.. పాక్ ఉగ్రవాదాన్ని ఎలా పెంచి పోషిస్తుందో తెలియజేసేందుకు ఎంపీల అఖిల పక్ష బృందాలను పలు దేశాలకు కేంద్రం పంపుతోంది. అందులో శశిథరూర్ కూడా ఉన్నారు.

2001 సెప్టెంబర్ 11వ తేదీన వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్‌పై ఉగ్రదాడి జరిగి 3 వేల మందికిపైగా మరణించారు. ఈ దాడుల వెనుక ఒసామా బిన్ లాడెన్ నేతృత్వంలోని అల్ ఖైదా ఉందని తేలింది. పదేళ్ల తర్వాత.. 2011, మే 2వ తేదీన అమెరికా నేవీ సీల్ బలగాలు పాకిస్తాన్‌లోని అబోట్టాబాద్ అనే పట్టణంలో నిర్వహించిన రహస్య ఆపరేషన్‌లో లాడెన్‌ను హతమార్చాయి. ఇందుకోసం జరిపిన ఆపరేషన్‌కు Operation Neptune Spear అనే కోడ్ పేరు పెట్టారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా స్వయంగా ఈ దాడిని పర్యవేక్షించారు.

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే తానే చెబితేనే యుద్ధం ఆగిందని ట్రంప్ ప్రకటించారు. అంతేకాదు భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ల చొరవతోనే ఇది సాధ్యమైందని చెబుతూ ఇద్దరినీ వైట్‌హౌజ్ లంచ్ ఈవెంట్‌కు ఆహ్వానించారు. అసిమ్ మునీర్ అప్పటికే అమెరికా చేరుకోగా.. జీ7 సదస్సుకు హాజరైన మోదీతో ట్రంప్ ఫోన్‌లో 35 నిమిషాలపాటు సంభాషించారు. అయితే ఆ ఆహ్వానాన్ని తిరస్కరించిన మోదీ.. ట్రంప్ మధ్యవర్తిత్వం చేశారన్న ప్రకటనను తోసిపుచ్చారు. పాక్ ఆర్మీ బతిమాలినందు వల్లే ఆపరేషన్ సిందూర్ ఆగిపోయిందని, భారత్‌పాక్ దేశాల మధ్య మధ్యవర్తిత్వం జరగలేదని.. ఇక మీదటా జరగబోదని ట్రంప్‌తో స్పష్టం చేశారు.

# ఈ దేశంలో ఇంగ్లీష్ లో మాట్లాడే వాళ్లు సిగ్గు పడే రోజులొస్తాయ్

- **మాజీ ఐఎఎస్ రచించిన పుస్తకావిష్కరణ సభలో**
- **కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, మహా :** భాషల అంశాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మరోసారి ప్రస్తావించారు. హిందీ సహా ఇతర ప్రాంతీయ భాషలను బతికించుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఇంగ్లీష్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ దేశంలో ఇంగ్లీష్ లో మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడే రోజులొస్తాయనీ స్పష్టం చేశారు. భాషా వారసత్వాన్ని జాతీయ స్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, దీనికోసం దేశ ప్రజలు తమవంతు ప్రయత్నాలు చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. ప్రాంతీయ భాషలే ఈ దేశానికి అసలైన గుర్తింపును తీసుకొస్తాయని, విదేశీ భాషల కంటే వీటికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. మాజీ ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహోత్రి రచించిన మై బూంద్ స్వయం, ఖుద్ సాగర్ హూ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. యావత్ దేశం వలస పాలన మిగిల్చిన అవశేషాలను విడిచిపెట్టిందని, ఇప్పుడు స్వభాషను గర్వంగా స్వీకరించాలని ప్రజలకు సూచించారు. ఈ దేశంలో ఇంగ్లీష్ మాట్లాడే వారు త్వరలోనే సిగ్గుపడతారు. అటువంటి సమాజం ఏర్పడటం ఎంతో దూరంలో లేదు. దృఢ సంకల్పం ఉన్నవారే ఈ మార్పును తీసుకురాగలరు. మన దేశ భాషలు మన సంస్కృతికి ఆభరణాలు అని నమ్ముతున్నాను అని అమిత్ షా చెప్పారు. స్వభాషలు లేకుండా మనం నిజంగా భారతీయులమని అనిపించుకోలేమన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, చరిత్ర సారాన్ని విదేశీ భాషలు ఎంతమాత్రం కూడా సంగ్రహించలేవని అమిత్ షా పేర్కొన్నారు.



మహా పత్రిక





ANN తెలుగు




# పారితోషికం తీసుకొని చాలా నష్టపోయా

## : శేఖర్ కమ్ముల

"నా కెరీర్‌లోని మ్యూజికల్, లవ్‌స్టోరీ చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. దీంతో నా పై ఓ మార్క్ పడింది. కానీ కథకు ఏం కావాలో అదే చేశాను. 'లీడర్' చాలా నిజాయితీగా చెప్పిన కథ. ఈ కథలో లవ్‌స్టోరీ, మంచి పాటలు పెట్టాలనుకోలేదు. 'హ్యాపీడేస్' కాలేజ్ స్టోరీ కాబట్టి కాలేజీ స్టోరీలానే ట్రీట్ చేశాను. 'కుబేర' సినిమా కూడా అంతే. ఈ కథకు కావాల్సిందే చేశాను. చెప్పాలంటే... నేను కథను డైరెక్ట్ చేయడం కాదు... కథే నన్ను డైరెక్ట్ చేస్తుంటుంది" అని అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల.

ధనుష్, నాగార్జున హీరోలుగా నటించిన చిత్రం 'కుబేర'. రష్మికా మందన్నా, జిమ్ సర్భ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రేపు విడుదల కానున్న సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశంలో శేఖర్ కమ్ముల చెప్పిన విశేషాలు. 'కుబేర' సినిమా ముంబై నేపథ్యంలో సాగుతుంది. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమాను చిత్రీకరించాం. ఒక సూపర్ రిచ్ ప్రపంచం, ఇంకొకటి అట్టడుగున ఉండే ప్రపంచం... ఇలా రెండు విభిన్నమైన ప్రపంచాలను ప్రేక్షకులు చూస్తారు. తనకి ఏమీ వద్దని, ఏ ఆశ లేని ఒక బెగ్గర్, ఈ ప్రపంచంలోని అన్నీ తనకే కావాలనుకునే ఒక బిలియనీర్ మధ్య ఉండే కాన్‌ఫ్లిక్ట్ ఈ సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది. సింపుల్‌గా చెప్పాలంటే... బెగ్గర్ వర్సెస్ బిలియనీర్. ఈ తరహా కథలను చెప్పినప్పుడు పేదవారే గెలుస్తుంటారు. కానీ అది ఎలా ప్రజెంట్ చేశాం అన్నది ఈ సినిమాలో చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఎమోషనల్ థ్రిల్లర్‌గా ఉంటుందీ సినిమా.

- 'మనం, ఊపిరి' వంటి సినిమాల్లో డిఫరెంట్ వేరియేషన్స్ ఉన్న పాత్రల్లో నాగార్జునగారు నటించారు. 'కుబేర'లో కూడా ఆయన కొత్తగా కనిపిస్తారు. ఈ సినిమాలోని పాత్రలో ఆయన ఇమిడిపోయిన తీరు అద్భుతం. ఇక ఈ చిత్రంలోని దేవా పాత్రలో ధనుష్ సూపర్‌గా నటించారు. ధనుష్ బెగ్గర్‌గా కనిపిస్తారు. దేవా పాత్రలో ధనుష్‌గారిని తప్ప ఆడియన్స్ మరొకరిని ఊహించలేరు.
- రష్మికా మందన్నా తన యాక్టింగ్‌తో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తుంది. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్‌కు తెలుగు రాకపోయినా తెలుగు డైలాగ్స్‌ను బట్టీ పట్టి మరీ చక్కగా చెప్పారు. నా గత చిత్రాలతో పోలిస్తే నా మార్క్ 'కుబేర' సినిమాలో పదింతలు ఎక్కువగా ఉంటుంది.
- నా పాతికేళ్ల జర్నీని చూసుకున్నప్పుడు ఎమోషనల్‌గా అనిపిస్తుంది. నా స్నేహితుల దగ్గర డబ్బులు తీసుకుని సినిమాలు తీసిన రోజులు నాకు ఇంకా గుర్తున్నాయి. కానీ ఎక్కడా ఎదురు దెబ్బలు తగలలేదు. అది నా అదృష్టం. సినిమాల లాభాల విషయంలో కూడా నాకింత పర్సంటేజ్ కావాలని ఎప్పుడూ అడగను.. పారితోషికం తీసుకుంటానంతే. దీని వల్ల చాలా నష్టపోయాను. అయినా బాధలేదు. ప్రేక్షకుల ప్రేమే నాకు ముఖ్యం. నా కథలన్నీ నా జీవితంలో నేను చూసిన, నాకు తారసపడిన వ్యక్తుల జీవితాల్లోనివారివే. ఇక 'లీడర్'కు సీక్వెల్ ఆలోచన ఉంది. కానీ ఇప్పటి రాజకీయ వ్యవస్థలో, ప్రజల్లో మార్పులొచ్చాయి. ఏదైనా స్ట్రాంగ్ పాయింట్‌ను పట్టుకోవాలి. ఇక నానీతో చేసే సినిమాకు వర్క్ జరగాల్సి ఉంది.





# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌కు ఆస్కార్ అవార్డు

## ఆస్కార్ గవర్నర్స్ అవార్డుల ప్రకటన

హాలీవుడ్ ప్రముఖ నటుడు-నిర్మాత టామ్ క్రూజ్ ఎట్టకేలకు ఆస్కార్ అవార్డు అందుకోనున్నారు. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ పదిహేనేళ్లుగా ప్రతి ఏడాది గవర్నర్స్ అవార్డ్స్‌ను అందిస్తున్న సంగతి తెలిసిందే. 16వ వార్షిక అవార్డు ప్రదానం ఈ ఏడాది నవంబరులో జరగనుంది. ఈసారి ఆస్కార్ గవర్నర్ అవార్డులను అందుకోనున్న వారి వివరాలను ఆస్కార్ కమిటీ అధికారికంగా వెల్లడించింది. హాలీవుడ్ నటుడు-నిర్మాత టామ్ క్రూజ్‌తో పాటు అమెరికన్ నటి-దర్శక-నిర్మాత-కొరియోగ్రాఫర్ డెబ్బీ అల్లెన్, ప్రొడక్షన్ డిజైనర్ విన్ థామస్‌లు ఈ ఏడాది ఆస్కార్ గౌరవ పురస్కారాలను స్వీకరించనున్నారు. అలాగే అమెరికన్ గాయని-నటి-రచయిత-సంగీత దర్శకురాలు డాలీ పార్టన్‌కు జీన్ హెర్షోల్ట్ హ్యూమానిటేరియన్ అవార్డు లభించింది. సినిమా రంగంలో సుధీర్ఘమైన కెరీర్, సినిమాల పట్ల ఎంతో అంకితభావం చూపిన నలుగురు దిగ్గజ వ్యక్తులను ఈ ఏడాది ఆస్కార్ గవర్నర్స్ అవార్డ్స్‌తో సత్కరించనున్నాం'' అని ఆస్కార్ అకాడమీ అధ్యక్షురాలు జానెట్ యాంగ్ పేర్కొన్నారు. ఇక ఈ 16వ ఆస్కార్ గవర్నర్స్ అవార్డ్స్ వేడుక కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిలిస్‌లో నవంబరు 16న జరగనుంది. ఇక ఇప్పటివరకు నాలుగు ఆస్కార్ అవార్డుల నామినేషన్స్ దక్కించుకున్నప్పటికీ టామ్ క్రూజ్‌కు అవార్డు దక్కలేదు. ఫైనల్‌గా 'అకాడమీ గౌరవ పురస్కారం' దక్కుతున్నందుకు ఆయన ఫ్యాన్స్ హ్యాపీ ఫీలవుతున్నారు. ఇక 98వ ఆస్కార్ అవార్డుల వేడుక వచ్చే ఏడాది మార్చిలో జరగనుంది.



# ఆ టాలీవుడ్ స్టార్ డైరెక్టర్‌తో సినిమా చేయాలని కోరిక

కోలీవుడ్ భామ మాళివిక మోహనన్ ది రాజాసాబ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ప్రభాస్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రానికి మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే టీజర్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సలార్, కల్కి 2898 ఏడీ వంటి వరుస హిట్ సినిమాల తర్వాత ప్రభాస్ నటిస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే తాజాగా మాళవిక మోహనన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో చిట్‌చాట్ నిర్వహించింది. ఆస్క్ మాళివికా పేరుతో ట్విటర్ వేదికగా పలువురు నెటిజన్స్ అడిగి ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. ఓ నెటిజన్ మీరు నెక్స్ మూవీ ఏ డైరెక్టర్‌తో సినిమా చేయాలనుకుంటున్నారు? ఆ దర్శకుడితోనే ఎందుకు? అని ప్రశ్నించాడు. దీనికి మాళవిక ఊహించని ఆన్సరిచ్చింది. ప్రస్తుతం నా దగ్గర పెద్ద లిస్టే ఉంది.. కానీ నేను రాజమౌళితో సార్‌తో పని చేయడం తనకిష్టమని తెలిపింది. ఇది చూసిన నెటిజన్స్ త్వరలోనే మీ కోరిక నెరవేరుతుందని కామెంట్స్ చేస్తున్నారు. కాగా.. గతేడాది తంగలాన్ మూవీతో మెప్పించిన మాళవిక కోలీవుడ్‌లో పలు సినిమాలు చేసింది. ప్రస్తుతం ప్రభాస్ సరసన ది రాజాసాబ్‌లో కనిపించనుంది. ఈ మూవీ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




# ఏపీలో కుబేర సినిమా టికెట్ ధరలు పెంపు

ధనుష్ నాగార్జునరష్మిక కలిసి నటించిన 'కుబేర' సినిమా టికెట్ల ధరలు పెంచుతున్నట్లు ఏపీ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా రూ. 150 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో అక్కినేని ఫిదా, లవ్‌స్టోరీ వంటి భారీ విజయాల తర్వాత శేఖర్ కమ్ముల నుంచి వస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రం 'కుబేర' కావడంతో అభిమానులు అంచనాలు పెంచుకున్నారు.

### ఏపీలో టికెట్ ధరలు ఇలా..

ఏపీలోని అన్ని మల్టిప్లెక్స్ లతో పాటు సింగిల్ స్క్రీన్‌స్‌లలో టికెట్ ధరపై రూ. 75 పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ ధరలు 10 రోజులపాటు కొనసాగించుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే, హయ్యర్ (1st) క్లాస్ టికెట్‌స్‌కు మాత్రమే ధరలు పెంచాలని సూచించింది. కుబేర టికెట్ ధరల పెంపు కోసం తెలుగు ఫిల్మ్ చాంబర్ ద్వారా ఆ చిత్ర నిర్మాతలు దరఖాస్తు చేసుకున్నారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఈ సినిమా టికెట్ ధరలును పెంచలేదు. పాత ధరలనే యథాతథంగా ఉంచింది. ఏపీలో కుబేర సినిమా చూడాలంటే మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్‌స్‌లలో రూ. 240 వరకు చెల్లించాల్సి ఉంటుంది.



# మెగా 157కోసం ముస్సోరికి..

అగ్ర కథానాయిక నయనతార రూట్ మార్చుకుంది. సినిమా ప్రమోషన్స్‌కు దూరంగా ఉండే ఈ భామ ఇప్పుడు ప్రచార వీడియోలతో సందడి చేస్తున్నది. ఇదంతా చిరంజీవి 157వ సినిమా కోసం కావడం విశేషం. అనిల్‌రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మెగా157 వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ సినిమా కోసం ఇటీవల నయనతార ఓ ప్రమోషనల్ వీడియోను విడుదల చేయగా..దానికి అద్భుతమైన స్పందన లభించింది. మున్ముందు సినిమా ప్రచార కార్యక్రమాల్లో నయనతార అదరగొట్టబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరిలో జరుగుతున్నది. ఈ షూట్‌లో నయనతార జాయిన్ అయ్యారు. కామెడీ ప్రధానంగా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన వీడియోలో చిరంజీవి వింటేజ్ అవతార్‌లో కనిపించారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెల, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

# చిన్న గోల్కొండ రెవెన్యూ పరిధిలో భూమాఫియాను నడిపిస్తున్న గుర్రం అనంతరెడ్డి

## బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు బాలరాజు



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మున్సిపాలిటీ చిన్న గోల్కొండ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 1 నుంచి 224 వరకు సుమారు 200 పై చిలుకు ఎకరాలు అసైన్డ్ భూములను గుర్రం అనంత్ రెడ్డి తన అనుచరుల పేరుపై అగ్రిమెంట్లు చేసుకున్నారు. అవసరానికి అమ్ముకున్న నిరుపేద కుటుంబాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజు ఆరోపించారు. గురువారం బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి బాధితులు బుచ్చయ్య, రాము పాల్గొన్నారు. బాధితుడు రాము సర్వే నంబర్ 24 సయ్యద్ గుడా రెవెన్యూలో ఎనిమిది ఎకరాలు భూమి తమ కుటుంబంలో కలదు 20% శాతం డబ్బులు కూడా చెల్లించకుండా అన్నదమ్ములను బంధువులను భయభ్రాంతులకు గురిచేసి తన అనుచరులపై అగ్రిమెంట్ చేసుకున్నాడు. అగ్రిమెంట్ చేసుకున్న తమ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేశాడు. తమ భూమిని పూర్తిగా డబ్బులు చెల్లించకుండా ఇతరులతో కలిసి ఫెన్సింగ్ వేశాడు. తమకు డబ్బులు చెల్లించకుండా ఫెన్సింగ్ ఎందుకు వేశారని నిలదీయడంతో బండ బూతులు తిడుతూ నాపై చేయి చేసుకున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. శంషాబాద్ మండలంలో సుమారు 60 మందికి పైగా గుర్రం అనంతరెడ్డి కుటుంబ సభ్యుల బాధితులు ఉంటారన్నారు. బాధితులు ఎవరు మీడియా ముందుకు రాకుండా వారిని కట్టడి చేశారని ఆరోపించారు. ఎంత కట్టడి చేసిన ఒకరిద్దరును మాత్రం రాకుండా ఆపలేరున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ చిన్న గోల్కొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1 నుంచి 224 వరకు ప్రతి ఎకరా భూమి తన అనుచరుల పేరుతో అగ్రిమెంట్ అయిందన్నారు. అతనికి ఎవరైనా ఎదురు చెప్తే వారి పని పడతాడు. క్రయవిక్రయాల్లో ఎవరు అడ్డు తొలగిన వారిని కోర్టు తీర్చి నానా ఇబ్బందులకు గురి చేస్తాడని బాధితులు ఆరోపించారు. ఇలాంటి వ్యక్తిని గ్రామ బహిష్కరణ చేయాలని బాలరాజ్ డిమాండ్ చేశాడు. గుర్రం అనంత్ రెడ్డి కుటుంబ సభ్యులు 20 సంవత్సరాలుగా శంషాబాద్ రెవెన్యూ పరిధిలో భూమాపియాని నడిపిస్తున్నాడని ఆరోపించారు. ఏ భూమి కొనాలన్నా ఇతని ప్రమేయం తప్పకుండా ఉంటుంది. ఈ వ్యక్తిని కాదని భూమి కొన్నారా కోటు చుట్టూ ప్రదక్షిణలు చేయవలసిందే, ఏ చిన్న రెవెన్యూ సమస్య వచ్చినా ఇతని ఇంటికి పోవాల్సిందే, సమస్యను పరిష్కరించాలన్న సమస్యను జఠిలతరం చేయాలన్న ఇతనికే చెందింది, రెండు దశాబ్దాలుగా ఏకచిత్రాధిపత్యంతో శంషాబాద్ మున్సిపాలిటీ చిన్న గోల్కొండ రెవెన్యూ పరిధిని ఏలుతున్నాడని ఆరోపించారు. ఇతనికి ఏ అధికారి ఎదురు చెప్పలేదు చెప్పినా అతని మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఇలాంటి వ్యక్తిని సమాజంలోంచి బహిష్కరించాలని బాలరాజు కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు బాబు, మున్సిపల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరసింహ, మాజీ వార్డ్ సభ్యులు సురేష్, గ్రామ పెద్దలు యాదయ్య, బుచ్చయ్య తదితరులు హాజరయ్యారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్ మహా ;** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కాటేదాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో రాజీపడేది లేదు

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్ మహా ;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్, శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో నూతనంగా మంజూరైన సి సి రోడ్డు పనులను రాజేంద్ర నగర్ బిజెపి నియోజక వర్గ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి గురువారం పర్యవేక్షించారు. పెండింగ్ లో ఉన్న పలు పనులను, డివిజన్లో రెండు మూడు చోట్ల సి సి రోడ్డు పనుల భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మించి పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతలో రాజి లేకుండా అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకలం లో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే సహించేది లేదు. డివిజన్ పరిధిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడిగే జనార్ధన్, బిజెపి నాయకులు నర్సిరెడ్డి, శ్యామ్, ఉదయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధిలో కేంద్రానిదే పై చేయి



**షాద్ నగర్, మహా:** ఈరోజు కొందుర్గు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నరేంద్ర మోడీ 11 సంవత్సరాల అమృతకాల సుపరిపాలనను ప్రజలకు తెలియజేసేందుకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, 11 సంవత్సరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి దేశానికి స్వర్ణ యుగాన్ని తెచ్చింది అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వము కీలక పాత్ర పోషిస్తుందని, గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, కాంగ్రెస్లూ దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ 'నామ్ కే వాస్తే'గా నడుస్తున్నాయని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల లో ఎవరు ఊహించని విధంగా దేశంలో అద్భుతమైన సుపరిపాలనను అందించి దేశాన్ని వికసిత భారత్ గా మలిచేందుకు అనేక రకాలైన చట్టాలను తయారు చేసిందని అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద 12 కోట్ల టాయిలెట్ల నిర్మాణము, ఉజ్వల పథకం కింద 10 కోట్ల ఉచిత సిలిండర్ పంపిణీ, ఉచిత బియ్యం పంపిణీ, భీమా సేవలు, డిజిటల్ ఇండియా లో భాగంగా అందరికీ అకౌంట్లు, రోడ్లు, రైల్వేల అభివృద్ధి, ఉచిత కరోనా టీకాలు, ఆయుష్మాన్ భారత్, ఆవాస్ యోజన కింద అందరికీ పక్కా ఇండ్లు, ఇంటింటికి కులాయి నీళ్లు, విద్యుత్ వ్యవస్థ బలోపేతం, కిసాన్ సమ్మాన్ నిధి, ఫసలు బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు, కాశ్మీర్ 370 ఆర్టికల్ తొలగింపు, ముస్లిం మహిళల రక్షణ కోసం ట్రిపుల్ తలాక్ చట్టం, రామ మందిర నిర్మాణం, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్, రక్షణ రంగ బలోపేతము, బలమైన అంతర్జాతీయ సంబంధాలు, ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం కోసం అనేక రకాలైన చట్టాలను తీసుకువచ్చి తద్వారా 2047వ సంవత్సరం వరకు ప్రపంచంలో అగ్రగామి దేశంగా భారత్ ను నిలిపేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, బలవంత రెడ్డి, పసుపుల ప్రశాంత్, బోయ అశోక్, మల్చలం మురళి, వంశీకృష్ణ, కురుమయ్య, చంద్రశేఖర్ చారి, సురేష్, సున్నాల అంజయ్య, కార్తీక్ యాదవ్, సిద్దు, రామచంద్రయ్య, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## రాసమల్లె గూడెం వాసి మారాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్, మహా** దేశానికి గ్రామ సీమలు పట్టుకొమ్మలని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూక్ నగర్ మండలం రాస మల్లె గూడెం, నాగులపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రూ. 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చౌకధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్, రూ. 5 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభించారు, నాగులపల్లిలో రూ. 35 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గతంలో రేషన్ దుకాణం నాగులపల్లి లో ఉండడంవల్ల ఈ గ్రామస్తులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొనే వారని దాదాపు 200 కుటుంబాలు రేషన్ సామాన్ల కోసం కాలిబాటన నడిచి మూసుకోచ్చేవారని గుర్తు చేశారు. గ్రామస్తులు ఈ సమస్యను తన దృష్టికి తేవడంతో రేషన్ షాపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని భవిష్యత్తులో ప్రజలకు ఏ అవసరం ఉన్న గ్రామాలకు పెద్దపీట వేస్తామని గ్రామీణుల యోగక్షేమాలను గుర్తిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులునత్తి శివ రాములు , గ్రామ కమిటీ అధ్యక్షుడు కరంగుల రాజేష్ రెడ్డి, దనుగుల వెంకటయ్య, చౌల రాఘవేందర్, చిప్ప ప్రవీణ్, పల్లపు రవి, మెరుగు రవీందర్, ధనుగుల శ్రీను, దానుగుల నరేందర్, గజ్జి వెంకటేష్, చౌల దర్శన్, పిరంగి మల్లేష్, చౌలా జితేందర్, మెరుగు మహేందర్, ఫిరంగి నవీన్, మరియు గ్రామ ప్రజలు అదేవిధంగా నాగులపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నడిమొల్ల రాములు గౌడ్, గడిగేల పాండు గౌడ్, నర్సిమా చారి, అన్నారం నర్సిమా రెడ్డి, బౌరయ్య, స్వామి, సంపత్ కుమార్, ఆంజనేయులు, శివకుమార్, దాస్, నందగోపాల్, గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ రవి కుమార్



**రాజేంద్రనగర్ మహా ;** యోగా గురువు భద్రయ్య ఆధ్యాత్మిక ఆరోగ్యానికి యోగా ఒక మార్గం. రాజేంద్ర నగర్ సర్కిల్ లోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కాలనీవాసులకు విద్యార్థులకు సుమారు 18 సంవత్సరాల నుంచి ఉచితంగా వివేకానంద యోగాసమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను అందిస్తున్నామని యోగా గురువు భద్రయ్య తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జూన్ 21న జరిగే యోగా వేడుకలను కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ని డిప్యూటీ కమిషనర్ రవి కుమార్, యోగా గురువు భద్రయ్య, యోగా సమితి సభ్యులతో కలిసి గురువారం సందర్శించారు. శనివారం జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రజా ప్రతినిధులు విద్యార్థులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలు కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగా దినోత్సవం లో పాల్గొని యోగా దినోత్సవని విజయవంతం చేయాలని భద్రయ్య పిలుపునిచ్చారు. డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగాతో శరీరం సమతుల్యంగా ఉంటుందన్నారు. ఎన్నో అనారోగ్య సమస్యలను దరిచేరనీయకుండా కాపాడుతుందన్నారు. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ తమ ఆరోగ్యాలని కాపాడుకోవాలన్నారు. ప్రతి రోజు గంటసమయాన్ని కేటాయించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యాన్ని మించింది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

# పల్లె సమరానికి సై..

## ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు

### పథకాల అమలుతో సమరోత్సాహంలో కాంగ్రెస్

### పట్టు సాధించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నం

### పోటీకి సమాయత్తమవుతున్న ఆశావహులు



**ఆదిలాబాద్, మహా** పల్లె పోరుకు రంగం సిద్ధమవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. మంత్రులతో పాటు సీఎం ప్రకటనతో ఈ అంశానికి ప్రాధాన్యం లభించింది. ఈ నెలాఖరులో నోటిఫికేషన్ జారీ అయ్యే అవకావం కనిపిస్తోంది. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి అనంతరం పంచాయతీలకు చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదివరకే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల సామగ్రితో పాటు అధికారులు, సిబ్బంది నియామకం కూడా పూర్తి చేసినా..వివిధ కారణాలతో ఎన్నికల నిర్వహణ జాప్యం జరుగుతూ వచ్చింది. తాజాగా ప్రభుత్వం సైతం సంసిద్ధంగా ఉండటంతో ఎన్నికల సంఘం సైతం నోటిఫికేషన్ జారీ చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా పల్లె పోరులో సత్తా చాటేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. పథకాల అమలుతో అధికార కాంగ్రెస్ పార్టీ సమరోత్సాహంతో కనిపించగా.. సీట్లు గెలిచి పట్టు సాధించేందుకు బీఆర్ఎస్, బీజేపీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**జోరుమీదున్న కాంగ్రెస్**

ఆదిలాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పడిన స్వరూపంతో 473 పంచాయతీ స్థానాలు ఉండగా 20జడ్పీటీసీ, 169 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గత ఏడాది క్రితమే స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసిపోవడంతో ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తారని భావించినా కార్యరూపం దాల్చలేదు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి సైతం ఈ నెలాఖరు వరకు ఎన్నికలు ఉంటాయని చెప్పడంతో వీటిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఉమ్మడి జిల్లాలో దాదాపు మెజార్టీ స్థానాల్లో విజయం సాధించాలని కాంగ్రెస్ భావిస్తోంది. వీటిలో పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలు పెట్టింది. రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో పాటు సంక్షేమ పథకాల అమలు ద్వారా ప్రజల్లో సానుకూల వైఖరి తీసుకొచ్చింది. ఇటీవల రైతుభరోసా నిధులు జమ చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సైతం చేపట్టింది. దీంతో గ్రామీణ ప్రాంత ఓటర్లలో ప్రభుత్వ పనితీరుతో పాటు కాంగ్రెస్ పట్ల అనుకూల భావన తీసుకొచ్చింది. దీంతో ఎన్నికలు నిర్వహిస్తే పార్టీకి కలిసి వస్తుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాల్లోని నాలుగు జిల్లా పరిషత్ లతో పాటు దాదాపు అన్ని మండలాల్లోనూ అధ్యక్ష పదవులు చేజిక్కించుకోవాలని ఆరాటపడుతోంది. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కు నలుగురు ఎమ్మెల్యేలతో పాటు ఓ మంత్రి ఉన్నారు. మిగితా నియోజకవర్గాల్లో ఇంఛార్జీలు బలమైన నాయకులుగా ముద్ర వేసుకున్నారు. పలువురు సీనియర్ నాయకులు సైతం కాంగ్రెస్లోనే ఉండటంతో గెలుపు సులువుగా మారుతుందని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఇక బీజేపీకి నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ఏకతాటిపై లేకపోవడం ఆ పార్టీకి మైనస్ గా మారనుందనే ప్రచారం జరుగుతోంది. ఇక మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది. కేవలం రెండు ఎమ్మెల్యే సీట్లకే పరిమితమైంది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి కార్యకర్తల బలం ఉన్నప్పటికీ ఒకటి, రెండు నియోజకవర్గాల్లో తప్పితే మిగితా చోట్ల నాయకత్వ సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. ఆ పార్టీ నుంచి అనేక మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్లో చేరడంతో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. మిగితా పార్టీల ఉనికి అంతంత మాత్రంగానే కనిపిస్తోంది.

**ఆశావహుల్లో రేకెత్తిన ఆశలు**

ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావించడంతో ఆశావహుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. దాదాపు ఏడాది కావస్తున్నా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో అనేక మంది ఆశావహుల్లో కొంత అసహనం కనిపించింది. తాజాగా ప్రభుత్వం సిద్ధమవడంతో వివిధ పదవులు చేపట్టాలని భావిస్తున్న అనేక మంది ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. ఏడాదికాలం నుంచే జడ్పీటీసీలుగా, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ చేయాలని రంగం సిద్ధం చేసుకున్నారు. పల్లెల్లో తాము బరిలో ఉంటామని ప్రచారం సైతం చేసుకుంటున్నారు. కొందరు అధికార పార్టీ తరపున, మరికొందరు ఇతర పార్టీల తరపున పోటీ చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నారు. ఎన్నికలు ఉంటాయనే ప్రచారంతో పల్లెల్లో మళ్లీ సందడి వాతావరణం కనిపిస్తోంది. కొందరు పోటీదారులు పల్లెల్లో మద్దతుదారులను సైతం కూడబెడుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు ఉంటాయనే విషయం మరికొద్ది రోజుల్లోనే పూర్తి స్పష్టత రానుంది.



## నేను రైతు బిడ్డనే ..అరక పట్టి దున్నుతా - కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** బేల మండల పర్యటనలో భాగంగా సాంగిడి శివారులో ఓ రైతు పొలంలోకి దిగిన ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అరక దున్నాడు. రైతును ఆప్యాయంగా పలకరించి పంట సాగు విషయాలను తెలుసుకున్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, మహా:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని టీపీసీ సీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడని ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆదివాసి రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, పరత్వాగ్ విశాల్, తిత్రే గోవింద్,కాత్లే బుచ్చన్న,గేడాం శ్రీధర్,రాజక్క, కనక సంతోష్, తొడసం భగవంత్ రావ్,జైతు పటేల్,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటు మృతుల కుటుంబాలను పరామర్శించిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్, మహా:** బాధలో దుఖంలో ఉన్న కుటుంబాలకు ధైర్యం చెబుతూ అండగా నిలబడతారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి.ఆప్తులను కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబాల చెంతకు వెళ్లి పరామర్శించి తానున్నానంటూ కొండంత భరోసా కల్పిస్తారు. ఇటీవల బేల మండలం సోన్ కాస్ లో పిడుగు పడి మృతిచెందిన కోవె సునిత నివాసంలో ఆమె కుటుంబసభ్యలను కలసి పరామర్శించారు. 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.అనంతరం మరో మృతురాలు సాంగిడి గ్రామానికి చెందిన నందిని కుటుంబ సభ్యులు జైనథ్ మండలం పెండల్ వాడ లో ఉన్న విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు.

## నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలి

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



**షాద్ నగర్, మహా:** విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాలల యొక్క మొదటి ప్రాధాన్యతై ఉండాలని నాణ్యమైన విద్యా బోధన విధానము ద్వారానే విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరువైతారని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో దీపిక మెమోరియల్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఇందిరా దానియల్, జిమ్మి,మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, తుప్పుడు నరసింహ,నరేందర్,దినేష్,సాగర్, శ్రీకాంత్ గౌడ్,సుధీర్, మధు,జిజో జాన్సన్, అజయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ పట్టణం లోని తిర్పెల్లి కాలనీ కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాదుద్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి గురువారం పరామర్శించారు. ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్, షకీల్, జీశన్, కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణ పై కొరడా ఝుళిపించిన జీహెచ్ఎంసీ అధికారులు



**రాజేంద్రనగర్ మహా ;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ల్ ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న వాణిజ్య వ్యాపార సముదాయాలపై జిహెచ్ఎంసి అధికారులు గురువారం కొరడా జూలీపించారు. రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు భారీ పోలీసుల బందోబస్తు మధ్య ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించారు. పర్మిషన్ లేని షెడ్లు నిర్మాణాలు ట్రాఫిక్కు ఇబ్బందు కలిగించే రోడ్లు ఆక్రమణకు గురైన ప్రజలకు ఇబ్బంది కలిగించే వారి పై కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

## తిరుపతి వెళ్తున్న స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తిరుపతి వెళ్తున్నా స్పైస్జెట్ విమానంలో సాంకేతిక లోపం గుర్తించిన పైలట్తిరుపతిలో ల్యాండ్ కావాల్సిన స్పైస్ జెట్ విమానం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేసిన పైలెట్. తిరుపతి వెళ్లాల్సిన ప్రయాణికులు తిరిగి శంషాబాద్ విమానాశ్రయానికి రావడంతో ప్రయాణికులు ఆందోళన చేశారు. ఇప్రత్యామ్నాయ ఫ్లైట్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్.